
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 239 | సోమవారం 20-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## డీలిమిటేషన్ పేరిట

# దక్షిణంపై దాడి!

దక్షిణ రాష్ట్రాలపై రాజకీయ దండయాత్ర

-బిజెపి కుట్ర బట్టబయలు - ఉత్తర ఆధిపత్యానికి బాటలు..!

- మహిళా బిల్లు ముసుగులో అసలు గేమ్ బయటపడింది
- ఉత్తరానికి అధిక ఎంపీ సీట్లు -- దక్షిణానికి అన్యాయం స్పష్టం
- ఇదేనా సమానత్వం..? కేంద్రంపై తీవ్ర విమర్శలు
- రాజకీయ సమీకరణాలే లక్ష్యంగా డీలిమిటేషన్
- దక్షిణ వాయిస్‌ను మూయించే కుట్ర అంటూ ఆరోపణలు
- భవిష్యత్ పాలనను ఒక్కప్రాంతం చేతుల్లోకి తేవాలన్న యత్నం
- ఇప్పుడే అడ్డుకోకపోతే దక్షిణానికి చీకటి రోజులు
- ప్రజలను మభ్యపెట్టే డబుల్ గేమ్‌పై ఆగ్రహం
- ప్రతిపక్షాల ఐక్యతే బిజెపికి చెక్
- రేవంత్ రెడ్డి అడుగులకు రాజకీయ ప్రాధాన్యత
- డీలిమిటేషన్ పేరుతో దేశ రాజకీయ మ్యాప్ మారుస్తారా..?

**తిరుపతి/హైదరాబాద్/ సామాజిక తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి:**
డీలిమిటేషన్ పేరుతో దక్షిణ భారతదేశంపై ఉత్తర భారతదేశ ఆధిపత్యాన్ని పెంచేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని (టీపీఎఫ్) తెలంగాణ ప్రొటెక్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పొదిల వెంకట్ అన్నారు. ఈ పరిణామాన్ని ముందు గానే గుర్తించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఐక్యం చేసే దిశగా చర్యలు చేపట్టడం ప్రశంసనీయమని అందుకు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపాలని ఆయన అన్నారు. ఆదివారం తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, మహిళా బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తెచ్చి అసలు ఉద్దేశాన్ని దాచిపెడుతోందని విమర్శించారు. ఉత్తర భారత రాష్ట్రాలకు అధిక ఎంపీ సీట్లు వచ్చేలా ప్రణాళికలు రచిస్తూ, దక్షిణ రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. -మిగతా 2 లో



## శ్రీ ఇందు కాలేజీ గుర్తింపును

# రద్దు చేయాలి

- సంవత్సరానికి ఒక విద్యార్థిని బలి తీసుకుంటున్న శ్రీ ఇందు
- ప్రణీత్ ఆత్మహత్యకు శ్రీ ఇందు యాజమాన్యమే కారణం
- చైర్మన్ పై హత్య నేరం మోపాలి
- డా పొదిల వెంకట్ డిమాండ్



**ఇబ్రహీంపట్నం/ సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 19**
ప్రతి సంవత్సరం ఒక విద్యార్థిని బలి తీసుకుంటున్న శ్రీ ఇందు కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల తల్లిదండ్రుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డా పొదిల వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన ప్రణీత్(22) ఆత్మహత్యలో కాలేజీ యాజమాన్యం బాధ్యతా రాహిత్యమని ఇందుకు చైర్మన్ ని పై అత్యా నేరం మోపి వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం అయిదు వేలు అటెండన్స్ ఫీజు కట్టకపోతే హాల్టికెట్ ఇవ్వకపోవటంతో మనస్తపం చెందిన ప్రణీత్ ఆత్మ హత్య చేసుకున్నాడని ఇది కాలేజ్ అల్పత్వానికి నిదర్శనం అని వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గటన పై కాలేజ్ చైర్మన్ వెంకట్రావ్ పై హత్య నేరం మోపి అరెస్ట్ చేయాలనీ అయన ప్రభుత్వం ని డిమాండ్ చేసారు.

ఇలాంటి సంఘటనలు ఈ కాలేజీలో ప్రతి సంవత్సరం జరుగుతున్నందున ఈ కాలేజీ విద్యార్థుల ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నట్లుగా భావించవలసి వస్తుందని ఆయన మండిపడ్డారు. విద్యాసంస్థలకు సేవా దృక్పథంతో ప్రభుత్వాలు పర్మిషన్ ఇస్తే వీళ్ళు విద్య దోపిడి చేస్తుండడం కడుశోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. -మిగతా 2 లో

## ఇబ్రహీంపట్నంలో భూకబ్జాకోర్‌లు

# మంచిరెడ్డి తండ్రి కొడుకులు

### ఎమ్మెల్యేగా అడ్డుపెట్టుకొని అడ్డగోలు భూదోపిడి



**ఇబ్రహీంపట్నం/రంగారెడ్డి జిల్లా/ సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 19**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి వందల కోట్ల భూములు కబ్జా చేసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇప్పుడు శుద్ధపూసలాగా మాట్లాడటం విచిత్రంగా ఉందని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి వ్యాఖ్యానించారు ఆయన ఆదివారం ఇబ్రహీంపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ మంచి రెడ్డి చివరి 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే గా ఉండి కేటీఆర్ కనుసన్నలో ఉంటూ వందల కోట్ల భూములు కబ్జా చేసిన చరిత్ర మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆయన కొడుకు ప్రశాంత్ రెడ్డి టబంటి ఊల దని ఆయన ఆరోపించారు. ప్రధానంగా రంగారెడ్డి జిల్లాలో భూ ధరలు ఆకాశాన్ని అంటిన వేళలో యాచారం మంచాల మండలాల లో ధరలు గల భూములను తండ్రి కొడుకులు కబ్జా చేశారని ఆయన తీవ్ర ఆరోపణ చేశారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పూజలు హోమాలు యాగాలు చేస్తున్నప్పుడు ఆయన వెనకాల్నే ఉంటూ తండ్రి కొడుకులు అధికారులను గుప్పెట్లో పెట్టుకొని ఈ భూ దందాలకు పాల్పడిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. -మిగతా 2 లో




## రెచ్చిపోయిన

# ఉత్తర కొరియా..

- గజగజ వణుకుతున్న పొరుగు దేశాలు!
- సముద్రంపైకి బాలిస్టిక్ క్షిపణుల వర్షం
- అమెరికా, జపాన్ హెచ్చరికలను తుంగలో తొక్కిన నార్త్ కొరియా

**సియోల్**
కొరియా ద్వీపకల్పంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. అంతర్జాతీయ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఉత్తర కొరియా ఆదివారం ఉదయం వరుస బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించి మరోసారి అలజడి సృష్టించింది. ఈ ఏడాది ఆ దేశం జరుపుతున్న అతిపెద్ద పరీక్షల్లో ఇది ఒకటిగా భావిస్తున్నారు. తూర్పు తీర ప్రాంతం నుంచి ఈ క్షిపణులను ప్రయోగించినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ధృవీకరించింది. ఈ ప్రయోగాల్లో ఉత్తర కొరియా సరికొత్త క్షిపణిని పరీక్షించినట్లు సమాచారం. ఇది సుమారు 600 కిలోమీటర్ల దూరం -మిగతా 2 లో



# నా ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్తున్నారు..

- ఈసారి బెట్టు చేస్తే వినాశనమే..!

**న్యూఢిల్లీ, సామాజిక తెలంగాణ**
ఇరాన్, అమెరికా మధ్య రెండో దఫా చర్చలపై ఉత్కంఠ కొనసాగుతోంది. తొలి దశ సమావేశం విఫలమవ్వడంతో పాటు హర్మూజ్ జలసంధి ని ఇరాన్ మూసి వేసిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో రెండోసారి చర్చలు జరిపేందుకు తాము సిద్ధమేనని పేర్కొన్న ట్రంప్ శాంతి చర్చల కోసం తన ప్రతినిధుల బృందం పాకిస్థాన్‌కు వెళ్తోందని వెల్లడించారు. -మిగతా 2 లో

# మండుటెండల్లో... వానలు

- ఆదిలాబాద్‌లో 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత
- రాష్ట్రంలో 90కిపైగా ప్రాంతాల్లో పడిన వర్షం
- వచ్చే మూడ్రోజులు పలుజిల్లాలకు వర్షసూచన
- హైదరాబాద్‌లో ఈదురుగాలులు, వడగండ్ల వాన



**హైదరాబాద్ సామాజిక తెలంగాణ**
ఓవైపు భానుడు భగభగ మండిపోతున్నాడు.. మరోపక్క రాష్ట్రంలో పలుప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. దీంతో రాష్ట్రంలో ఒకేసారి భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్టు అయింది. వాతావరణ శాఖ సమాచారం మేరకు ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. -మిగతా 2 లో

# డీలిమిటేషన్ పేరిట దక్షిణంపై దాడి..!

మొదటి తరువాయి

గత నాలుగు దశాబ్దాల్లో దక్షిణ భారతదేశంలో జనాభా పెరుగుదల నియంత్రణలో ఉండగా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో భారీగా పెరిగిందని ఆయన గుర్తుచేశారు. నాలుగు దశాబ్దాలలో దక్షిణ భారతదేశం జనాభా 11 కోట్లు పెరిగితే ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోననే 11 కోట్ల జనాభా పెరిగిందని ఈ ప్రకారంగా చూసుకుంటే మిగతా ఉత్తర రాష్ట్రాలలో అధిక జనాభాతో అధిక సీట్లు పెరగడం బిజెపి గేమ్చేంజర్ లో ఒక భాగమని ఆయన మండిపడ్డారు. .అదే ప్రమాణంగా తీసుకుని పార్లమెంట్ సీట్లను పెంచితే ఉత్తర భారతదేశానికే అధిక ప్రాతినిధ్యం లభిస్తుందని, దక్షిణ రాష్ట్రాలు అన్యాయానికి గురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానం అమలైతే భవిష్యత్తులో కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు దక్షిణ భారత ఎంపీల అవసరం లేకుండా, కేవలం ఉత్తర



భారత ఎంపీలతోనే ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇది దేశ సమతుల్యతకు ప్రమాదకరమని స్పష్టం చేశారు. మహిళా బిల్లు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, అసలు డీలిమిటేషన్ లక్ష్యాన్ని దాచిపెడుతున్నారని బిజెపి నాయకత్వంపై మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి స్పందించి డిలిమిటేషన్ బిల్లును వెనక్కు తీసుకునే విధంగా నరేంద్ర మోడీపై ఒత్తిడి పెంచాలని ఆయన అన్నారు. అదేవిధంగా బిజెపి దక్షిణ భారతదేశ నాయకులు స్పందించాల్సిన అవసరం ఉందని, ఈ అంశంపై స్పష్టత ఇస్తారా అని ఆయన సవాల్ చేశారు. దక్షిణ భారతదేశ భవిష్యత్తును కాపాడేందుకు మేధావులు, విద్యావంతులు, జర్నలిస్టులు, ప్రజాసంఘాలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తమై ఈ విధానాలను అడ్డుకోవాలని పోదిల వెంకట్ సూచించారు.

# రెండో విడత చర్చలకు సిద్ధం

**-వెల్లడించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్**
**--చర్చలకు ఇరాన్ తిరస్కరణ**
**-పాకిస్తాన్‌కు వెళ్లనున్న యూఎస్ ప్రతినిధులు**
**-అమెరికాకు ఇజ్రాయిల్ గొప్ప మిత్రదేశం : ట్రంప్**
**-చాలా దూరంలో తుది ఒప్పందం : ఇరాన్**
**-బాబ్ అల్ మాండెబ్ జలసంధిని మూసేస్తాం : హౌతీలు**

**న్యూయార్క్ / టెహ్రాన్ : సామాజిక తెలంగాణ**
పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో రెండో విడత చర్చలకు సిద్ధమని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించి ందని ఆరోపిస్తూ, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో జరిపే చర్చల కోసం అమెరికా ప్రతినిధులు సోమవారం ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నారని ట్రంప్ ప్రకటించారు. ఆదివారం సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్‌లో.. ఇస్లామాబాద్‌లో ఇరాన్ ప్రతినిధులతో జరగనున్న రెండో విడత ముఖాముఖి చర్చలకు అమెరికా ఏ అధికారులను పంపుతుందో ట్రంప్ వివరంగా చెప్పలేదు. గత వారాంతంలో జరిగిన చర్చలలో అమెరికా ప్రతినిధి బృందానికి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాయకత్వం వహించారు. కానీ ఆ చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగిశాయి. బుధవారం ముగియనున్న రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని, శనివారం హోర్ముజ్ జలసంధిలో కాల్పులు జరపడం ద్వారా ఇరాన్ ఉల్లంఘించిందని ట్రంప్ ఆరోపించా రు. అమెరికా అందిస్తున్న ఒప్పందంలోని నిబంధనలను అంగీకరించకపోతే



ఇరాన్‌లోని పౌర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు. ”మేం చాలా సరసమైన, సహేతుకమైన ఒప్పందాన్ని అందిస్తు న్నాం. వారు దానిని అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే, వారు అంగీకరించకపో తే, యూఎస్..ఇరాన్‌లోని ప్రతి ఒక్క విద్యుత్ ప్లాంటును, ప్రతి ఒక్క వంతెననూ నాశనం చేయబోతోంది” అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో రాశారు.

చర్చలకు ఇరాన్ నో

అయితే తాజా చర్చల గురించి ట్రంప్ చేసిన వాదనపై టెహ్రాన్ నుంచి తక్షణ స్పందన ఏదీ రాలేదు. అనంతరం ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధనం కొనసాగుతున్నంత కాలం, పాకిస్తాన్‌కు సంప్రదిం పుల ప్రతినిధి బృందాన్ని పంపేందుకు ఇరాన్ తిరస్కరించినట్టు ఇరాన్ న్యూస్ ఏజెన్సీ ఐఆర్ఎన్ఏ ట్వీట్ చేసింది.

దిగ్బంధనం చట్టవిరుద్ధం

అమెరికా నౌకాదళ దిగ్బంధనం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమే కాకుండా, అది ఒక ”చట్టవిరుద్ధమైన, నేరపూరితమైన” చర్య అని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ”ఇరాన్ ఓడరేవులు, తీరప్రాంతంపై అమెరికా విధించిన ‘దిగ్బంధనం’ పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిం చడమే కాకుండా, చట్టవిరుద్ధం, నేరపూరితం కూడా” అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి ఎక్స్ పోస్ట్‌లో రాశారు. అంతేకాకుండా, ఇరాన్ ప్రజలపై ఉద్దేశపూర్వకంగా సామూహిక శిక్ష విధించడం యుద్ధ నేరం , మానవత్వానికి వ్యతిరేకమైన నేరం కిందకు వస్తుందని బఘాయి జోడించారు. హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచిన 24 గంటలలోపే మళ్లీ మూసివేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూ షనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) నౌకాదళం శనివారం తెలిపింది. ఇరాన్ నౌకలు, ఓడరేవులపై అమెరికా తన నౌకా దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు ఇది ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేసింది.


పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మొహమ్మద్ ఇషాక్ దార్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చీ ఆదివారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ప్రస్తుత సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి, నిరంతర సంభాషణలు, పరస్పర సంప్రదింపులు అత్యవసరమని తాము చర్చించినట్టు పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# వైఫల్యం మీదే.. దిగిపోండి

**-ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై విపక్షాల ఆగ్రహం**
**-ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు**

**న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ**
చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ(131వ సవరణ) బిల్లు లోక్‌సభలో వీగిపోయిన దరిమిలా ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం కొత్త రాజకీయ వివాదానికి దారి తీసింది. అధికారిక జాతీయ ప్రసంగాన్ని ప్రధాని మోదీ పక్షపాత రాజకీయ ప్రసారంగా మార్చివేశారని పలువురు విపక్ష నేతలు ఆరోపించారు. తామేమీ తప్పులు చేయలేదని.. బీజేపీ ప్రభుత్వమే తప్పులు చేసిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించని ఆ పార్టీ అధికారంలోంచి దిగిపోవాలని వారు డిమాండ్ చేశారు. గత 12 ఏండ్లుగా చెప్పుకోదగ్గదేమీ సాధించలేక, నిరాశ నిస్పృహలకు లోనైన మోదీ జాతిని ఉద్దేశించి చేసే అధికారిక ప్రసంగాన్ని బురద జల్లుడు,





పచ్చి అబద్ధాలతో నిండిన రాజకీయ ప్రసంగంగా మార్చారని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే విమర్శించారు. తృణమూల్ అధినాయకురాలు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందిస్తూ.. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) ప్రక్రియ, మహిళా రిజర్వేషన్లపై ప్రధాని ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ఆమోదింపచేయడంలో విఫలమైన కారణంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించలేదనే విషయం స్పష్టమైందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. అందువల్ల కేంద్రంలో అధికారంలో కొనసాగే హక్కు ఆ కూటమికి లేదన్నారు. ప్రధాని తన ప్రసంగం ద్వారా అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని సీపీఐ ఎంపీ పీ సంతోష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆదివారం లేఖ రాశారు. దీనిపై ఈసీఐ వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. దూరదర్శన్, సంసద్ టీవీ వంటి ప్రజా వేదికలపై ఆ ప్రసంగాన్ని ప్రసారం చేయడం ప్రభుత్వ వనరుల దుర్వినియోగానికి పాల్పడడమేనని ఆయన ఆరోపించారు.

## మహిళలను అడ్డం పెట్టుకుని డీలిమిటేషన్ బిల్లును

# నెగ్గించుకునేందుకు కేంద్రం కుట్ర

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 19 సామాజిక తెలంగాణ**
ప్రధాని నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడం దురదృష్టకరమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. స్త్రీలను అడ్డుపెట్టుకొని నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. అందువల్లే వారి కుతంత్రాలను ప్రతిపక్షాలు కలిసికట్టుగా తిప్పికొట్టాయని అన్నారు. ఈ కుట్ర విఫలం కావడంతో ప్రధాని మోదీ పతనం పార్లమెంట్‌లోనే



మొదలయ్యిందని, అది బెంగాల్‌లోనూ కొనసాగుతుందని మమత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టుపెట్టారు. మహిళా రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టేందుకు బీజేపీ చేసిన విఫలయత్నం.. కేంద్రం అసలు రూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు. తృణమూల్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం కోసం పోరాడుతుందని, పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ రెండింటిలోనూ తమ పార్టీలోనే అత్యధిక నిష్పత్తిలో ఎన్నికైన మహిళా ప్రజా ప్రతినిధులు ఉన్నారన్నారు. అలాంటి తమ పార్టీ మహిళా రిజర్వేషన్‌ను ఎందుకు వ్యతిరేకిస్తుందని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడంవల్లే తాము వ్యతిరేకించామని పేర్కొన్నారు.

# శ్రీ ఇందు కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి

మొదటి తరువాయి

ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి కి 5 వేలకు కూడా నమ్మలేక శ్రీ ఇందు కళాశాల యాజమాన్యం ఉందంటే వారి దోపిడీ ప్రమాణాల్లో ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చున్నారు.

ఆదివారం ఉరివేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డ విద్యార్థి సంఘటన గురించి కాలేజీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు భారి స్థాయాలో ధర్నా నిర్వహించారు. విద్యార్థులు భారీ స్థాయిలో ఉండడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఉండగా పోలీసులు జోక్యం చేసుకొని విద్యార్థులను చెదరగొట్టారు. ఈ సందర్భంగా ప్రణీత్ తల్లిదండ్రులు మాట్లాడుతూ యాజమాన్యం అటెండ్ ఫీజు వేధింపులతోనే తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆరోపించారు. తమ కుమారుడు ఆత్మహత్యకు శ్రీ ఇందు కాలేజీ యాజమాన్యాశీ కారణమని వారిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేయగా ఇబ్రహీంపట్నం ఏ సి పి రాజు సిఐ మహేందర్ రెడ్డి మీకు తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

## రెచ్చిపోయిన

# ఉత్తర కొరియా..

మొదటి తరువాయి

ప్రయాణించి సముద్రంలో పడినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా అమెరికా, దక్షిణ కొరియాలు జరుపుతున్న ఉమ్మడి సైనిక విన్యాసాలకు నిరసనగా కిమ్ జోంగ్ ఉన్ ఈ చర్యకు పాల్పడినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. క్షిపణి ప్రయోగం అనంతరం జపాన్ ప్రధానమంత్రి కార్యాలయం అత్యవసర సమావేశం నిర్వహించింది. తమ దేశ రక్షణ వ్యవస్థలను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని జపాన్ ప్రకటించింది. ఈ క్షిపణి ప్రయోగాన్ని అమెరికా తీవ్రంగా ఖండించింది. ఇది ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. పొరుగు దేశాల భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి చర్యలు మానుకోవాలని ఉత్తర కొరియాకు సూచించింది. మరోవైపు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ స్వయంగా ఈ క్షిపణి పరీక్షలను పర్యవేక్షించినట్లు తెలుస్తోంది. తమ దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని, శత్రువుల కవ్వింపు చర్యలకు తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఆయన వ్యాఖ్యానించినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. ఈ ప్రయోగం వల్ల అంతర్జాతీయంగా మరోసారి ఉద్రిక్తతలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# నా ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్తున్నారు..

మొదటి తరువాయి

ఆదివారం ట్రుత్ సోషల్ వేదికగా అమెరికా అధినేత ‘మేము రెఢీ.. మీ సంగతేంటీ. ఈసారి ఒప్పందం కుదరకుంటే వినాశనమే’ అని ఇరాన్‌ను హెచ్చరించారు. పశ్చిమాసియాలో కాల్పుల విరమణ గడువు ముగుస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ మళ్లీ చర్చల ఊసెత్తారు. ఇస్లామాబాద్‌లో వారం క్రితం జరిపిన మొదటి విడత చర్చలు విఫలమవ్వడం, హర్మూజ్‌పై ఇరాన్ మళ్లీ ఆంక్షలు విధించడంతో ట్రంప్ మాట్లడుకుందాం రండి అని ఆహ్వానిస్తూనే బెట్టు చేశారంటే నాశనం చేస్తామని హెచ్చరించారు. పశ్చిమాసియాలో కాల్పుల విరమణ గడువు ముగుస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ మళ్లీ చర్చల ఊసెత్తారు. ఇస్లామాబాద్‌లో వారం క్రితం జరిపిన మొదటి విడత చర్చలు విఫలమవ్వడం, హర్మూజ్‌పై ఇరాన్ మళ్లీ ఆంక్షలు విధించడంతో ట్రంప్ మాట్లడుకుందాం రండి అని ఆహ్వానిస్తూనే బెట్టు చేశారంటే నాశనం చేస్తామని హెచ్చరించారు.

# మండుటెండల్లో... వానలు

మొదటి తరువాయి

తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉష్ణోగ్ర తల్లో పెద్దగా మార్పులేమీ ఉండబోవని వాతావరణ శాఖ ప్రకటిం చింది. రాష్ట్రంలో వచ్చే మూడ్రోజుల పాటు పలు జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశాలున్నాయనీ, ఒకటెండ్రు చోట్ల వడగండ్లు కూడా పడొచ్చని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. ఆ జాబితాలో కొమ్రంభీమ్ అసిఫాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కా జిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నిర్మాల్, నిజామాబాద్, మంచి ర్యాల, మెదక్, కామారెడ్డి ఉన్నాయి. ఆదివారం రాత్రి 9:30 గంటల వరకు రాష్ట్రంలో 98 ప్రాంతాల్లో వర్షం పడింది. అందులో జీహెచ్ఎంసీ పరిధిలోనే 33 చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదైంది. అక్కడక్కడ వడగండ్ల వానతో జనం సేదదీరారు.

# ఇబ్రహీంపట్నంలో భూకబ్జాకోర్‌లు మంచిరెడ్డి తండ్రి కొడుకులు

మొదటి తరువాయి



దొంగే దొంగ అన్నట్లుగా కబ్జాలు చేసిన తండ్రి కొడుకులు ఇప్పుడు ప్రజల మనిషి అయినా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పై ఆరోపణలు చేయటం కడు శోచనీయం అని ఆయన ఆక్షేపించారు. ప్రధానంగా ఫార్మాసిటీ భూములలో మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అక్రమాలు ఎంత ఉందో బయటపడుతుందనే భయంతోనే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై బిఆర్ఎస్ కార్యకర్తలను రెచ్చగొట్టి ఉసుగల్పుతున్నాడని ఆయన అన్నారు. తండ్రి కొడుకుల భూధందాలపై గతంలో అన్ని న్యూస్ ఛానల్ లో ప్రధాన పత్రికలో ప్రధానాంశాలుగా వచ్చిన విషయాన్ని నియోజకవర్గ ప్రజలందరూ గమనించాలని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు ఆపద్బాంధవుడుగా ఉన్న మల్రెడ్డి రంగారెడ్డి పై అవాకలు చవాకులు పేలితే తండ్రి కొడుకులను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలు తరిమికొడతారని రవీందర్ రెడ్డి హెచ్చరించారు.

# తక్కువగా బయటకు వెళ్లండి
# ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోండి

**-చారకొండ మోహన్ కుమార్**

వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎండలు ఎక్కువగా ఉన్న వేళ తగు జాగ్రత్తలు తీసుకొని ఉండాలని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమైనది. అధిక ఉష్ణోగ్రతల వల్ల డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు రావచ్చు. అందుకే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ముఖ్యమైన సూచనలు తగినంత నీరు తాగండి రోజుకు కనీసం 3--4 లీటర్ల నీరు తాగాలి. దాహం లేకపోయినా తాగడం మంచిది. మధ్యాహ్నం వేడి సమయంలో బయటకు వెళ్లకండి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 వరకు బయట తిరగడం తగ్గించండి. లేత రంగు, పలుచటి దుస్తులు ధరించండి కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. సూర్యరశ్మి నుంచి



రక్షణ బయటకు వెళ్లేటప్పుడు టోపీ, అంబ్రెల్లా లేదా గుడ్డ ఉపయోగించండి తేలికపాటి ఆహారం తీసుకోండి మసాలా, వేయించిన ఆహారం తగ్గించి పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి. ఓఆర్ఎస్ లేదా నిమ్మరసం తాగండి శరీరంలో ఉప్పులు, నీరు సమతుల్యం ఉండేందుకు ఇది ఉపయోగపడుతుంది. పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి వీరికి వేడి ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రత్యేక శ్రద్ధ అవసరం అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు. వాహనాల్లో పిల్లలు లేదా పెంపుడు జంతువులను వదిలి పెట్టకండి ఇది ప్రమాదకరం. గమనించాల్సిన లక్షణాలు (హీట్ స్ట్రోక్) అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు,చెమట రాకపోవడం, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి వైద్య సహాయం తీసుకోండి. ఈ చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎండల ప్రభావం నుంచి మనం సురక్షితంగా ఉండగలం, మన ఆరోగ్యాన్ని మనమే రక్షించుకోవచ్చు అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు.

## బయట తిరిగేవారు ఎండ
# తీవ్రత ఎక్కువ ఉన్నది జాగ్రత్తగా ఉండగలరు

**-చారకొండ యశ్వంత్ కుమార్ ఎన్జీవో**

వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ
చిన్నంబావి మండల ప్రజలు ఎండలు ఎక్కువగా ఉన్నందున ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదు చారకొండ యశ్వంత్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఎందుకంటే ఉష్ణోగ్రత 45డిగ్రీల నుండి 55డిగ్రీల వరకు పెరగవచు కావున తగు జాగ్రత్తలు సూచనలు పాటించవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ సమయంలో భూమి మీద నేరుగా 70% అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయి. ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండండి మరియు ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయండి. డాక్టర్ల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆహార పదార్థాల చేర్పులు మార్పులు చేసుకోగలరని ఈ సందర్భంగా చారకొండ తెలియజేశారు. పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా



తీసుకోండి. చాలా ముఖ్యమైన సమాచారం రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47డిగ్రీల నుండి 55డిగ్రీల వరకు పెరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి. కార్లలో, బైకులపై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకొని ఉదయం సాయంత్రం మాత్రమే బయలుదేరే విధంగా ప్రయత్నం చేయాలని తెలియజేస్తున్నాను. వాహనాలలో ఉంచకూడని వస్తువులు గ్యాస్ పదార్థాలు, లైటర్లు, మరియు బ్యాటరీలు వాహనాల్లో తీసుకెళ్లేటప్పుడు తగు జాగ్రత్తగా తీసుకోవాలి. గాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచండి. కారు ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపకండి సాయంత్రం సమయంలో మాత్రమే కారులో ఇంధనం నింపండి. మధ్యాహ్నం సమయంలో కారులో ప్రయాణం చేయడం నివారించండి. ప్రయాణ సమయంలో టైర్లలో అధిక గాలి నింపకండి. విష పూరితమైన కీటకాలు, తేళ్లు మరియు పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చు కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చారకొండ యశ్వంత్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఎక్కువగా నీరు మరియు ద్రవాలు తాగండి గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దు, విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దు, అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగించండి. ప్రతి 2--3 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండి. బయట ఉష్ణోగ్రత 45--47డిగ్రీల ఉన్నప్పుడు, ఇంట్లో ఏసీ ని కాళీ ప్రదేశాల వద్ద ఉంచండి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతి మీద పడుతుంది కాబట్టి ఈ సమయంలో సూర్యకాంతిని తప్పించుకునే విధంగా ఉండండి. ఎండలు విపరీతంగా ఉన్నందువలన తగు జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లలు, వయోవృద్ధులు, ప్రత్యేక శ్రద్ధలతో ఉండాలని ఈ సందర్భంగా చారకొండ యశ్వంత్ కుమార్ తెలియజేయడం జరిగింది.

## మక్తల్ -నారాయణపేట -కొడంగల్
# ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

**-రాష్ట్ర క్రీడ పాడి పరిశ్రమాభివృద్ధి పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

మక్తల్ ఏప్రిల్ 19 (సామాజిక తెలంగాణ)
నారాయణపేట జిల్లా దామరగిద్ద వద్ద కానుకుర్తి రిజర్వాయర్ కు ఆయన భూమి పూజ చేశారు
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చి గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు గత ప్రభుత్వ దౌర్భాగ్యం వల్ల పాలమూరు రైతులు ఆగమైపోయారని మండి పడ్డారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మొదటి విడతను కూడా పూర్తి చేయలేదని విమర్శించారు సర్ ఆర్థర్ కాటన్ మాదిరిగా చరిత్రలో నిలిచిపోయేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు అందులో భాగంగానే మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు రైతుల బాధలు తెలిసిన వాడిగా ఈ ప్రాంత బిడ్డ అయినందుకే మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని హామీనిచ్చారు భారతదేశ చరిత్రలో నిలిచిపోయేలా రైతుల



భూములకు అధిక మొత్తంలో పరిహారం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ ప్రాజెక్టు పూర్తి కావాలని కోరుకోవడం అభినందనీయమన్నారు 4,500 కోట్ల బడ్జెట్ తో ఈ ప్రాజెక్టు ను పూర్తి చేస్తున్నామన్నారు మరో 20 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తయితే ఇక్కడి ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని స్పష్టం చేశారు ఈ ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన కానుకుర్తి గ్రామం చరిత్రలో నిలిచిపోతుందన్నారు 95 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడాన్నీ భవిష్యత్ తరాలు ఆదర్శంగా తీసుకుంటాయని పేర్కొన్నారు మీ నిర్ణయాన్ని రాబోయే తరాలు స్మరించుకుంటాయని కితాబునిచ్చారు ఇక్కడి రైతులకు వందనం చేస్తున్నామని ప్రాజెక్టు కోసం సర్వం కోల్పోయిన కుటుంబాలకు బాధ్యతతో అండగా ఉంటామని వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని హామీనిచ్చారు

## యథేచ్ఛగా అక్రమ మట్టి దందా
# తోవ్వుకున్నోడికి తోవ్వుకున్నంత

**-బైర్కాన్ పల్లి కొత్తపేట సమీపంలో విచ్చలవిడిగాం**
**యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా**



(సామాజిక తెలంగాణ న్యూస్)
రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల పరిధిలో సమీపంలో మట్టి మాఫియా చెలరేగుతోంది.. బైర్కాన్ పల్లి నుండి కొత్తపేట్ నుండి బైర్కాన్ పల్లి తండ రోడ్డు సమీపంలో ఉన్న వెంచర్ కి మట్టి తరలిస్తున్నారు.. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తొవ్వుకున్నోడికి తవ్వుకున్నంతగా అర్ధరాత్రిలో హిటాచీలు పెట్టి టిప్పర్లతో, తరలిస్తున్నారు..దీంతో మట్టిని అక్రమంగా తరలించే అక్రమార్కు లకు బ్రేకులు వేసేవారే కనిపించడం లేదు.. ఇష్టారాజ్యంగా తవ్వి టిప్పర్లలో తరలిస్తున్నారు.. ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వాటిని బేకతారు చేస్తూ అలవాటు పడిన కొంత మంది వ్యాపారస్థులు యాదేచ్ఛగ్గా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.. బహిరంగంగా జరుగుతున్నప్పటికీ పట్టించుకుంటున్న దాఖలాలు లేవు..ఫిర్యాదులు వస్తే ఒకటిరెండు సీజ్ చేసి ఫైన్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. అక్రమార్కులకు ఇదే అదునుగా మట్టి మాఫియా రెచ్చిపోయి విచ్చలవిడిగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు..

## తెలంగాణ ఉద్యమంలో
# చురుగ్గా పాల్గొన్న సత్తెమ్మ

**- 2009 నుంచి కేటీఆర్ వెంటే నడిచిన సత్తమ్మ**

**-తెలంగాణ సత్తెమ్మకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ర**
**కేటీఆర్ కన్నీటి నివాళి**





సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి
వేములవాడ నియోజకవర్గం అగ్రహారం చీర్లవంచ కి చెందిన ప్రముఖ ఉద్యమకారురాలు తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ. ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించడమే కాకుండా, స్వయంగా పాడె మోశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సత్తెమ్మ చురుకైన పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ప్రతిరోజూ పాల్గొంటూ, "జై తెలంగాణ" నినాదమే ఊపిరిగా జీవించిన ధీరవనిత ఆమె. స్వరాష్ట్ర సాధన కోసం సత్తెమ్మ చేసిన పోరాటం, ఆమె అంకితభావం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ కేటీఆర్ ఆమెకు కన్నీటి వీడ్కోలు పలికారు.

# మేధాశక్తికి చెస్ దోహదపడుతుంది

**-జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్**



సూర్యాపేట ప్రతినిధి :ఏప్రిల్ 19, (సామాజిక తెలంగాణ)
విద్యార్థుల మేధాశక్తికి, మానసిక ఉల్లాసానికి చెస్ క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్, సతీష్ కుమార్‌లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 7,11,19 బాల,బాలికలకు చెస్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా కృషి చేయాలని కోరారు. చెస్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతితో పాటు షీల్డ్ అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కోశాధికారి నవిల వెంకట మురళి, జిల్లా సంయుక్త కార్యదర్శి గడ్డం లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్, చీఫ్ ఆర్బిటర్ కరుణాకర్ రెడ్డి, నరసింహారావు, నవిల రజిని కుమార్, ఖాసీం,కుక్కడపు భిక్షం గౌడ్,ముత్యాల అనీల్, కళ్యాణ్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం జన్మదిన వేడుకలు.




జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి ఏప్రిల్ 19.

ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం జన్మదినం సందర్భంగా ఆదివారం రోజు కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు టి.నారాయణ,యస్.గోపాల్,చిన్నారెడ్డి,భీంరావు నాయక్,మాజీ సర్పంచ్ లు స్వామిదాస్,శంకర్,శివరాజ్ పాటిల్,జగదీశ్వర్,సిద్దన్న పాటిల్,బి.రాజు, జి.నర్సింలు, పెంటన్న,గఫార్,జి.మల్లేశం,కవిరాజ్,వీర్ శెట్టి,ప్రేమ్ కుమార్,చెంగల్ జైపాల్, నర్సింలు,బి.దిలీప్,పవన్ రాథోడ్,నబిసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే నా లక్ష్యం సర్పంచ్ ముదాం రవి



సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి

సిరికొండ గ్రామంలో అవసరమైన ప్రాంతాల్లో నీటి సౌకర్యాల అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు కొనసాగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం ఉర్దూ మీడియం పాఠశాలలో బోర్ వేయించగా, ఈ రోజు ఉర్దూ మీడియం మరియు స్మశానవాటిక వద్ద కొత్తగా మోటార్లు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదాం రవి , ఉపసర్పంచ్ గారు, గ్రామ కార్యదర్శి, జీపీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్




జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నేషనల్ యూనియన్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా అనుబంధంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి మహాసభల పోస్టర్‌ను కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆవిష్కరించారు. ఏప్రిల్ 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి జర్నలిస్టులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంజయ్, జర్నలిస్టుల ఐక్యతకు ఈ మహాసభలు వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. దేశ నలుమూలల నుంచి విలేకరులు ఒకే వేదికపై సమావేశమవడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్న యూనియన్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మురళి, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ గట్ల శ్రీనివాస్, కో-కన్వీనర్ బెజ్జరాపు వినోద్, సభ్యులు నన్నాపు రాజు రవిరాజు, గుండవేణి రమేష్, గట్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బయట తిరిగేవారు ఎండ తీవ్రతతో, వడదెబ్బ తో ముప్పు

**-ఎండలు 40-46 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి**

**-వడదెబ్బ తగిలిన వారు చల్లని పానీయాలు తాగకూడదు**

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత నరేష్ గౌడ్**



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత నరేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు ఇప్పటికే 35 నుండి 46 డిగ్రీలకు చేరుకున్నాయి. ఎండల భయంతో ప్రజలు బయట అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. దీని కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితమయ్యారు. అయితే, ఇంట్లో ఉన్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండతో పాటు, వేడిగాలులు కూడా పెరిగాయి. దీని కారణంగా, గది ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇంటి లోపల ఉన్నవారు కూడా వడదెబ్బకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిపై వేడి గాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. అందుకే ఇంట్లో ఉన్నప్పుడు కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఎండ కారణంగా గది ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. సాధారణంగా, గది ఉష్ణోగ్రతలు 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండాలి. కానీ ప్రస్తుతం, గది ఉష్ణోగ్రతలు 40 నుండి 46 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీని కారణంగా, గది వేడెక్కుతుంది మరియు ఆ ప్రభావం శరీరంపై కనిపిస్తుంది. శరీరాన్ని చల్లబరచడానికి, శరీరంలోని నీరు విడుదల అవుతుంది. దీనివల్ల డీహైడ్రేషన్ మరియు వడదెబ్బ వస్తుంది. బయటకు వెళ్ళినప్పుడు ఇండోర్ హీట్ స్ట్రోక్ ఎంత ప్రమాదకరమో వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇరుకైన గదులలో కిటికీలు మరియు తలుపులు మూసి ఉంచవద్దు. మీరు వాటిని మూసివేసి ఉంచితే ఉష్ణోగ్రత పెరుగుతుంది. కిటికీలు మరియు తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉండాలి. వేడి గాలి లోపలికి రాకుండా తడి కర్టెన్లు వేయాలి. గది ఉష్ణోగ్రత పెరిగితే, దానిని చల్లబరచడానికి ఫ్యాన్లు, ఏసీలు మరియు కూలర్లు ఆన్ చేయాలి. గది ఉష్ణోగ్రత 25 మరియు 30 డిగ్రీల మధ్య ఉండాలి. పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు ముఖ్యంగా ఇండోర్ హీట్ స్ట్రోక్‌కు గురవుతారు. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. డీహైడ్రేషన్ ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తీసుకోకూడదని సూచించబడింది. తీవ్రమైన ఎండలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గది ఉష్ణోగ్రత 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండేలా చూసుకోండి. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. రోజుకు కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కాటన్ దుస్తులు ధరించాలి. కిటికీలు మరియు తలుపులు తెరిచి ఉంచాలి. నేరుగా వేడి గాలి లోపలికి రాకుండా కర్టెన్లు కట్టాలి. అవసరమైతే, చల్లని గాలి కోసం తడి కర్టెన్లు, థర్మోకోల్ మరియు షీట్లను కిటికీలకు కట్టాలి. వృద్ధులు ఎక్కువగా మజ్జిగ మరియు నిమ్మరసం తీసుకోవాలి. వడదెబ్బకు గురైన పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా పండ్ల రసాలు తీసుకోవాలి. వడదెబ్బకు కూల్ డ్రింక్స్ అస్సలు తాగవద్దు. వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. మీరు వడదెబ్బకు గురైతే, మీ శరీరాన్ని తడి గుడ్డతో తుడవండి. మీ ఇంటిని చల్లగా ఉంచండి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత 99 డిగ్రీల ఫారెన్‌హీట్ దాటితే, చెమట రూపంలో నీరు పోతుంది. దీనివల్ల వ్యక్తి డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు, వడదెబ్బకు గురైన వ్యక్తి కోమాలోకి కూడా వెళ్ళవచ్చు. మీ ఇంటిని వీలైనంత చల్లగా ఉంచండి. ప్రతిరోజూ కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. డీహైడ్రేషన్‌తో బాధపడుతున్న వ్యక్తులు శీతల పానీయాలను తినకుండా ఉండాలి మరియు నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు మరియు ఓఆర్ఎస్ వంటి ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా అమ్మాయి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత నరేష్ గౌడ్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# సాంఘిక విప్లవకారుడు, గొప్ప అభ్యుదయ వాది బసవేశ్వరుడు

**-నేడు బసవ జయంతి**



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

మెదక్ జిల్లా టేక్మాల్ వీరశైవ సంప్రదాయాన్ని మహోజ్వలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప భక్తుడు బసవేశ్వరుడు. లింగాయత ధర్మ సృష్టికర్త, మహాత్మా బసవేశ్వరుడు మహా మానవతావాది, సంఘ సంస్కర్త, కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థను రూపుమాపడానికి క్రీ.శ. 12వ శతాబ్దంలోనే పూనుకున్న సాంఘిక విప్లవకారుడు. స్త్రీ పురుష అసమానతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది. క్రీ శ 1134 లో ఆనందానామ సంవత్సరంలో నేటి కర్ణాటక బీజాపూర్ జిల్లా బాగేవాడిలో జన్మించారు. ఆయన స్త్రీ పురుష అసమానతలు, బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను ఎదుర్కొనేందుకు ఆనాడే కృషిచేశాడు. దురాచారాలు స్వార్ధపరుల సృష్టి అంటూ వాటిపై సమరభేరి మోగించిన సాంఘిక విప్లవకారుడు బసవణ్ణ సర్వసమానత్వమే శాంతికి మూలమని ఉపదేశించారు. జాతి, వర్గ భేదం లేకుండా అందరూ దీక్షా సంస్కారం పొందవచ్చునని చెప్పిందే లింగాయత ధర్మం. బూజుపట్టిన మూఢాచారాలకు సంప్రదాయాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేసిన మొదటి సంఘ సేవకుడు బసవేశ్వరుడు. బాల్య వివాహాలు. సతీసహగమనం వంటి దురాచారాలను అరికట్టుటకు ఆనాడే కృషి చేసాడు. దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని ఘోషించిన అపూర్వ ప్రగతిశీలి. మొట్టమొదటి కులాంతర వివాహం చేసిన గొప్ప సంఘసంస్కర్త. తన కాలపు సమాజ జీవితంలో వెలుగులు నింపిన చింతనాపరుడు బసవన్న. సామాజిక వ్యవస్థలో సమానత్వం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మనుషులు శాంతి సామరస్యాలతో సహజీవనం జరపాలని బోధించారు.

# హరేకృష్ణ మంత్ర ఉచ్చారణతో మారుమోగిన సంకీర్తన

జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి, ఏప్రిల్ 19:



జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరిగిన 203 వ నగర సంకీర్తన హరేకృష్ణ మహామంత్ర ఉచ్చరణతో మారుమోగింది. జహీరాబాద్ పట్టణంలోని అదర్శ్ నగర్ కాలనీ లోని పార్క్ లో ఏర్పాటు చేసిన నగర సంకీర్తన అక్షయ తృతీయ సందర్భంగా భక్తులు 16 మాలలు జపం చేశారు. 'హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే ' అనే షోడషోప మంత్రాన్ని 1728 సార్లు జపించారు. ఇస్కాన్ గోల్డెన్ టెంపుల్ ప్రతినిధి శ్రీ గోకులేష్ దాస ప్రభుజీ నేత్రుత్వంలో ఈ మహాజప యజ్ఞ కార్యక్రమం సాగింది. అక్షయ తృతీయ రోజున మహామంత్రాన్ని జపించడం ద్వారా పదివేల రెట్ల శక్తిని పొందుతారని, విశేష పర్వదినాలలో ఈ మంత్ర శక్తి అద్వితీయమని పేర్కొన్నారు. శ్రీల ప్రభుపాద భక్తి వేదాంత స్వామి ఆశీర్వచనలతో అందరూ సుభిక్షంగా ఉండాలనే తలంపుతో రెండున్నర గంటల పాటు ఈ యజ్ఞ క్రతువును చేపట్టినట్లు తెలియజేసారు. ప్రతి వారం వచ్చే భక్తులతో పాటు కాలనీలోని చాలామంది భక్తులు ఈ కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం భక్త బృందం ఆలపించిన కీర్తనలకు నృత్యాలు చేస్తూ తన్మయ్యత్వంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా రతన్ మెడికల్స్ స్థాపించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రతన్ మెడికల్స్ యజమాని రాంరతన్ సార్డా భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. హుగ్గెల్లి లోనూ ఘనంగా 168 వ పల్లె సంకీర్తన ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 168 వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. చిన్నారుల హరేకృష్ణ కేరింతల మధ్య గ్రామమంతా శోభాయాత్ర నిర్వహించారు .ఆంజనేయ స్వామి మందిరం నుండి ప్రారంభమైన పల్లె సంకీర్తన మల్లన్న గుడి, జిల్లాపరిషత్ స్కూల్, ఊరడమ్మ దేవాలయాల మీదుగా తిరిగి ఆంజనేయ స్వామి మందిరానికి చేరుకొంది. భక్త బృందం నర్సింహా ప్రణామంతో కార్యక్రమం ముగించారు.


# బిజ్వార్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు అక్రమాలు

**-చూసి చూడనట్టు ఉంటున్నా మండల అధికారులు**

మక్తల్ ఏప్రిల్ 18 (సామాజిక తెలంగాణ)
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలో అవినీతికి అక్రమాలకు తెరలేపిన ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు చూసి చూడనట్టు ఉంటున్న అధికారులు ఉపాధి హామీ కూలీలు లేకున్నా వారి పేరు మీద మాస్టర్లు రాసుకొని డబ్బులు దండుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ అంజిలప్ప బిజ్వర్ గ్రామానికి చెందిన బోయ జయమ్మ భర్త బోయ ఆంజనేయులు వాస్తవంగా వారు బొంబాయిలో వలస కూలీలు కానీ గ్రామంలో అంజిలప్ప వారి పేరు మీద మాస్టర్ రాసుకొని 5000 రూపాయలు తీసుకున్నట్టుగా బాధితులు ఆరోపణ బోయ ఆంజనేయులు మీద 7300 రూపాయలు వచ్చాయి అవి కూడా ఇవ్వాలని ఒత్తిడి పెడుతున్నట్టుగా బాధితుల ఆరోపణ వారు ఈమధ్యనే బొంబాయి నుంచి గ్రామానికి వచ్చారు దాంతో ఫీల్డ్ అసిస్టెంట్ అంజప్ప బోయ జయమ్మ దగ్గరకి వెళ్లి మీ అకౌంట్లో ఉపాధి హామీ డబ్బులు పడ్డాయి ఇవ్వాలని చెప్పడంతో వారు 5000 రూపాయలు ఇచ్చారు మళ్లీ బోయ ఆంజనేయులు మీ అకౌంట్లో 7300 డబ్బులు వచ్చాయి అవి కూడా ఇవ్వాలని చెప్పడమే కాదు ఒకవేళ ఆ డబ్బులు ఇవ్వకపోతే భవిష్యత్తులో మీకు ఉపాధి హామీ పని లేకుండా చేస్తానని బెదిరిస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు ఈ విషయం మీద అనేకసార్లు మండల (ఎంపీడీవో) (ఎంపిఒ) కి అనేకసార్లు ఫిర్యాదు చేసిన చూసి




చూడనట్టు ఫీల్డ్ అసిస్టెంట్ కు మద్దతుగా వ్యవహరిస్తున్నట్టున మండల అధికారులు అనేకసార్లు పత్రికా ప్రకటనల్లో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి అక్రమాలని చెప్పి వచ్చినా చూసి చూడనట్టుగాన వ్యవహరిస్తున్న మండలాధికారులు ఇదే విషయం మీద జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం కూడా జరిగింది జిల్లా కలెక్టర్ ద్వారా ఎంపీడీవో ఎంపీవో లకు విచారణ చేయాలని చెప్పి ఆదేశిస్తే పై అధికారుల ఆదేశాలను సైతం పక్కనపెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ మీద ఎలాంటి విచారణ చేయకుండా కాలా యాపన చేయడం జరుగుతుందని బాధితులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఇంతటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు మీద అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పెద్ద ఎత్తున గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు అనేకసార్లు ఈ ఫీల్డ్ అసిస్టెంట్ మీద ఉపాధి హామీ డబ్బులు మాయం చేస్తున్నట్టుగా పత్రికల్లో ప్రకటనలు వచ్చినా కూడా మండల అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆంతర్యం ఏమిటో అని




గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు ఒకపక్క ఉపాధి కూలీలు ఉపాధికి రాకుండానే వారి పేరు మీద మాస్టర్లు రాయడం వెనుక ఫీల్డ్ అసిస్టెంట్ పాత్ర మాత్రమే ఉందా లేక అధికారుల పాత్ర ఉందా అనే విషయం మీద ఆ గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు బోయ జయమ్మ బోయ అంజిలప్ప ఇంటి దగ్గర కు వెళ్లి మిగతా డబ్బులు ఇవ్వాలని చెప్పడమే కాకుండా మీరు ఎవరికైనా చెప్పారా ఎందుకు చెప్పారు అని చెప్పి వారిని లొంగదీసుకునే ప్రయత్నాలు కూడా చేయడంలో ఆంతరమేమిటి ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ అంజిలప్ప మీద కఠిన చర్యలు తీసుకొని ఇంకెంతమంది ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తున్నాడు కాబట్టి ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ తండ్రి గారికి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





సామాజిక తెలంగాణ వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి (19) ఏప్రిల్
ఘనపూర్ మండలం సురాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శివ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ గారి తండ్రి కీ"శే" పుప్పాల రామన్ గౌడ్ నిన్న అనారోగ్య కారణంగా తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, హేమంత్ ముదిరాజ్, ముదసిర్, అలీం ఘనపూర్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి




పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి..
గద్వాల నియోజకవర్గం ((సామాజిక తెలంగాణ దినపత్రిక ) ఏప్రిల్ 19 మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో డాక్టర్. వినయ్ న్యూరో హాస్పిటల్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ పెద్దపల్లి అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ నందిమల్ల వినయ్ కుమార్ తో కలిసి సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, చిన్నపాటి అనారోగ్యం సంభవించిన డాక్టర్లను సంప్రదించి తగిన చికిత్స పొందాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందిమల్ల వినయ్ కుమార్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లోకి ఎర్రబెల్లి అత్యంత సన్నిహితుడు మాజీ జడ్పిటిసి మెడిశెట్టి రాములు

**ఎర్రబెల్లికి ఎదురు.**
**ఎర్రబెల్లి సోంత మండలంలో మారనున్న రాజకీయం..**
**ఇటివల బిఆర్ యస్ పార్టీ నుండి మెడిశెట్టి సస్పెండ్ ..**
**సింయం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ కోసం వెయిటింగ్...**
**పర్వతగిరి రాజకీయాల్లో జోరుగా చర్చ...**
**మండలంలో మారనున్న రాజకీయ పరిణామాలు**

సామాజిక తెలంగాణ /ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి/ పర్వతగిరి:
ఉమ్మడి వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వగ్రామం లో రాజకీయ ప్రక్షాళన జరుగుతుంది. ఎర్రబెల్లి దయాకర్ రావు అత్యంత సన్నిహితులు సినియర్ నాయకులు మాజీ జడ్పిటిసి మెడిశెట్టి రాములు మరియు పెద్ద ఎత్తున బిఆర్ యస్ నాయకులతో కలిసి సియం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చెరనున్నట్లు సమాచారం. ఇక వివరాల్లోకి వెళితే ఎర్రబెల్లి దయాకర్ రావు మేడిశెట్టి రాములు



బాల్య మిత్రులు మొదటగా దయాకర్ రావు తో కలిసి తెలుగుదేశం పార్టీతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన మేడిశెట్టి రాములు క్షేత్రస్థాయిలో బలమైన పట్టు సాధించి దయాకర్ రావు ఏ ఎన్నికలు వచ్చినా ముందుండి అన్ని తనై 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో తోడున్నారు. మండల కేంద్రంలో గుర్తింపు సాధించి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి జడ్పిటిసిగా సేవలందించారు. ఒకానొక సమయంలో జడ్పీ చైర్మన్ పదవికి ప్రధాన పోటీదారుడిగా పరిగణించబడినప్పటికీ, పార్టీలోని అంతర్గత సమీకరణాల కారణంగా ఆయనకు ఆ అవకాశం దక్కలేదు. తదుపరి రాజకీయ పరిణామాలు మారుతున్న క్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావు తో కెసిఆర్ సమక్షంలో ఇద్దరు ఒకే సమయంలో బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీలో చేరారు. ఆ పార్టీలో అది ,కారంలో ఉన్నసమయంలో, గ్రామీణాభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో పోషించిన క్రియాశీలక పాత్రలో మంచి గుర్తింపు పొందారు మేడిశెట్టి... అయితే, పార్టీలోని అంతర్గత సమీకరణాలు మారడం వల్ల విభేదాలు తలెత్తాయని,అవి చివరకు ఆయన సస్పెన్షన్‌కు దారి తీసిన కూడా ఎర్రబెల్లి దయాకర్ రావు ఇరువురిని సమన్వయ పరచడంలో విఫలమయ్యారని స్థానిక రాజకీయ వర్గాల్లో ఈ విషయం తీవ్రచర్చనీయాంశమైంది. ఎదురైన అవాంతరాలకు కుంగిపోకుండా, మేడిశెట్టి రాములు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు. తన అనుచరులు తన మద్దతుదారుల ఒత్తిడి మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. పదవుల కోసం కాకుండా, ప్రజాసేవ, గ్రామీణాభివృద్ధి, యువజన సాధికారతపైనే ఆయన తన దృష్టిని కేంద్రీకరిస్తారని రాబోయే ఎన్నికల్లో మేడిశెట్టి ప్రభావం ఎంతైనా ఉంటుందని స్థానికులు అంటున్నారు.

## నకిరేకల్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్గొండ బ్యూరో ఏప్రిల్ 18 (సామాజిక తెలంగాణ)
ఈ సందర్భంగా..., బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు, అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు , మరియు పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల పురోగతిపై సమగ్రంగా వివరాలు తెలుసుకుని, తగుచూచనలు చేస్తూ.... పనుల పురోగతి నిర్ణీత కాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇతర ఇరిగెషన్ పనులను వేగవంతంగా తగు,నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు..

# మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**-మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు రఘునాథరెడ్డి**

రామకృష్ణాపూర్,ఏప్రిల్ 19: (సామాజిక తెలంగాణ):
మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రామకృష్ణాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రఘునాథరెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి ఉడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ,కాంగ్రెస్పై తప్పుడు ప్రకటనలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తోందని మండిపడ్డారు. 2008లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆనాడు



బిల్లును ప్రవేశపెట్టిందని రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందినప్పటికీ, లోక్సభలో బిల్లు ఆమోదం పొందలేదని వారు పేర్కొన్నారు,ఆనాడు లోక్ సభలో తగిన మెజార్టీ లేకపోవడంతో బిల్లు వీగిపోయిందని,మహిళల హక్కుల కోసం చిత్తశుద్ధితో పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశంలో మొదటి మహిళా ప్రధాని, రాష్ట్రపతి,గవర్నర్ హోంమంత్రి వంటి పదవులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన సూచించారు. మహిళల హక్కుల కోసం మహిళల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఆనాటి నుండి ఈనాటి వరకు పోరాడుతోందని మహిళల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వారికి అనుకూలంగానే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు,కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్,గుర్రం శ్రీనివాస్, యువజన నాయకులు రంజిత్,బోనగిరి రవి,రామ్ సాయి,తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపిన పిట్ల మనోహర్




ఏప్రిల్ 19 మూసాపేట్ (సామాజిక తెలంగాణ)

కూకట్పల్లి లోని శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలను ఆయన స్వగృహంలో బంధుమిత్రుల మధ్య ఘనంగా జరిగాయి, ఉదయం నుండే స్నేహితులు బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున విచ్చేసి వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదినం సందర్భంగా కలిసి బొకేలు పూలదండలు శాలువతో సన్మానించి కేక్ కట్ చేయించి మిఠాయిలు ఒకరికొకరు నోరు తీపి చేసుకున్నారు ఈ వేడుకలలో అన్ని వర్గాలవారు అన్ని పార్టీల వారు రాజకీయ పార్టీలకు అతీతంగా కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాకుండా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి వడ్డేపల్లి రాజేశ్వరరావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వేడుకలలో మూసాపేట్ మరియు కుకట్పల్లి అసెంబ్లీలోని వివిధ డివిజన్లో పాఠశాలల్లో మొక్కలు విద్యార్థుల చేత మొక్కలు నాటించడం జరిగింది . అదేవిధంగా తన స్వగృహం లో బడి పిల్లలకు ఉచితంగా స్కూల్ బ్యాగులు అందజేయడం జరిగింది ప్రవక్త ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది ఉదయం 8 నుండి మధ్యాహ్నం రెండు మూడు గంటల వరకు ఈ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా వైభవంగా ఆనందంగా బంధుమిత్రుల సమక్షంలో జరుపుకొని మధ్యాహ్నము జన్మదిన వేడుకలు విచ్చేసిన ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కుకట్పల్లి అసెంబ్లీ మరియు నగరంలోని వివిధ అసెంబ్లీలో నుండి రాష్ట్ర జిల్లా అసెంబ్లీ డివిజన్ల వివిధ హోదాలో గల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అనిల్ ను ఘనంగా సన్మానించిన కుమ్మరి సంఘం నాయకులు



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ డివిజన్ న్యూస్, ఏప్రిల్ 19

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం నారాయణపురం ఆధ్వర్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఉద్యోగ ఫలితాలలో ఎక్సైజ్ అండ్ కష్టం డిపార్ట్మెంట్లో ఎగ్జిక్యూటివ్ గా ఉద్యోగం పొందిన చిలువేరు అనిల్ కు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఎంతో పోటీతత్వం ఉన్నటువంటి ఉద్యోగం కష్టపడి సాధించిన అనిల్ చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరూ అతని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఇకముందు భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అతని ఆదర్శంగా తీసుకొని యువకులందరూ ఉద్యోగ సాధనకు కష్టపడాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు సిలువేరు సైదులు కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు అంజన్న జిల్లా కార్యదర్శి శంకర్ కుమ్మరి సంఘం నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ మాజీ అధ్యక్షులు అంజయ్య ప్రధాన కార్యదర్శి సంజీవ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు తెలంగాణ బిక్షం మురళి వెంకటేష్ జంగయ్య పాల్గొన్నారు

## వట్టి కోట అల్వారు స్వామి ముఖద్వారానికి శంకుస్థాపన చేసిన ఆర్డీవో అశోక్ రెడ్డి




శాలిగౌరారం, ఏప్రిల్ 19 (సామాజిక తెలంగాణ):-

వైతాళికుడు,నిజాం రజాకార్ల నుండి తెలంగాణ ప్రజల్ని విముక్తి చేయడానికి తెలంగాణ ప్రాంతంలో గ్రంధాలయోద్యమం నడిపించి ,నిజాం ను గడగడలాడించి,ఆంధ్ర మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా,కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా తన జీవితాంతం తెలంగాణ ప్రజల కోసమే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు వట్టికోట అల్వారు స్వామి మాదారం గ్రామంలో జన్మించడం మన అదృష్టమని నల్గొండ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్,నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి అన్నారు.ఎస్ పి ఎమ్ ఫౌండేషన్ సహకారంతో మాదారం లో జాతీయ రహదారి 365 ప్రక్కన నిర్మించనున్న వట్టికోట ఆల్వారు స్వామి ముఖద్వారానికి ఆర్ డీ వో అశోక్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ తోటకూరి పరుశురాం,కార్యదర్శి శివ కుమార్,మామిడి సర్వయ్య, ఇంధనూరి శ్రీను,తీగల వెంకన్న,మామిడి మహేష్,చింతల శంకర్,దాసరి మానస -మధు,మామిడి రాజశేఖర్,మిద్దె జానీ,బందెల రాములు,తాడోజు యాకన్న చారి,మామిడి శివ ప్రసాద్,తీగల గోవర్ధన్,పురోహితులు పులి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో మట్టితో కూడిన వాల్ ఫ్లైఓవర్ కు వ్యతిరేకంగా ఆందోళనలు - ఎలివేటెడ్ కారిడర్‌కే ప్రజల డిమాండ్

### -జాతీయ రహదారిపై చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి







సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 19

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న అండర్‌పాస్ బ్రిడ్జి పనులను వెంటనే నిలిపివేసి, ప్రజలకు అనుకూలంగా ఉండే ఎలివేటెడ్ కారిడర్ నిర్మించాలని మిత్రపక్షాల ఆధ్వర్యంలో, సిపిఎమ్ నేతృత్వంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మట్టి ఆధారంగా నిర్మిస్తున్న అండర్‌పాస్ బ్రిడ్జి వల్ల చౌటుప్పల్ పట్టణం రెండు భాగాలుగా విభజించబడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు, రోజువారీగా వేలాది మంది ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక వ్యాపారాలపై కూడా ఈ నిర్మాణం తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. మట్టి బ్రిడ్జి కారణంగా దుకాణాలకు వచ్చే కస్టమర్ల సంఖ్య తగ్గిపోవడం, సరుకు రవాణా కష్టతరం కావడం వంటి సమస్యలు తలెత్తి, చిన్న వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, రోడ్డు మునిగిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని హెచ్చరించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పిల్లర్ ఆధారిత ఎలివేటెడ్ కారిడర్ మాత్రమే శాశ్వత పరిష్కారమని ఆయన పునరుద్ఘాటించారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే స్పందించి, ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే జాతీయ రహదారి అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపిన ఆయన, అవసరమైతే మళ్లీ ఫీల్డ్ సర్వే నిర్వహించి, స్థానిక పరిస్థితులను వివరంగా చూపిస్తామని అన్నారు. అప్పటివరకు నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరారు. అధికారులు స్పందించకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, చౌటుప్పల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ , కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్ , ఉదరి యాదయ్య, రాజరత్నం, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సుర్వి మల్లేష్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ , కయ్యూమ్ పాషా, బండారు నర్సింహ ,జిల్లా నాయకులు ఢిల్లీ మాధవ రెడ్డి, దయాకరీ చారి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి , అత్తర్ పాషా ,చేవగొని మహేష్ గౌడ్, తూర్పునూరి మల్లేష్ గౌడ్,యువ నాయకులు మున్నా, ముషీర్ , స్వామి మునుకుంట్ల సత్యనారాయణ, ఢిల్లీ శంకర్ రెడ్డి, ఊదరి రాకేష్, యువజన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు కిరాణం అసోసియేషన్ వ్యాపారస్తులు, క్లాత్ అసోసియేషన్ వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఏప్రిల్ 19.

ఆదివారం రోజున చౌటుప్పల్ మండలం లోని మందోల్లగూడెం, స్వాములవారి లింగోటం, నేలపట్ల, జై కేసారం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, గుండ్లబావి గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకట్,పబ్బు శ్రీకాంత్, సప్పిడి సంజీవ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

## నగర సంకీర్తన శోభాయాత్రతో ప్రారంభమైన హిందూ సమ్మేళనం



జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి ఏప్రిల్ 19:

సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ హైందవ జాతిని జాగృతపరచే దిశగా ఆదివారం స్థానిక శాంతినగర్ హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ బృందం నగర సంకీర్తన చేస్తూ శోభయాత్రను ప్రారంభించింది. హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ హనుమాన్ మందిరం నుండి ప్రారంభమైన శోభాయాత్ర పార్క్, శాంతినగర్ వీధుల గుండా సాగి సభాస్థలికి చేరుకొంది. ఆరంభంలో బర్దిపూర్ ఆశ్రమం 1008 మహా మండలేశ్వర్ శ్రీ సిద్దేశ్వరానంద మహారాజ్ ఆశీర్వచనాలు అందజేశారు. మనిషి యొక్క మతి ద్వారానే మతం ఉద్భవించిందని, మనిషి ప్రవర్తన ద్వారా మత విశ్వాసాలు ప్రతిబింబిస్తాయన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూనే హిందూ జాతిని జాగృతం చేస్తున్న హరేకృష్ణ మూమెంట్ బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సర్వేశ్వరాంబికా మహారాజ్ ఆధ్వర్యంలో సమ్మేళనం కొనసాగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు నర్సింహారెడ్డి, సగ్గం అశోక్ తదితరులు నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. పిమ్మట అన్న మహాప్రసాదం వితరణ చేశారు.

## 63 సంవత్సరాల ప్రయాణికుల నిరీక్షణకు తెర మూసి పై వారధి నిర్మించి,రెండు మండలాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన సర్పంచ్ ఇంద్రకంటి సుమలత శ్రీనివాస్




శాలిగౌరారం, ఏప్రిల్ 19,(సామాజిక తెలంగాణ):-

నల్గొండ జిల్లాలో మూసీ నదిపై 1963 లో డ్యామ్ ను నిర్మించినప్పటి నుండి శాలిగౌరారం మండల పరిధిలోని ఇటుకలపహాడ్ నుండి నకిరేకల్ మండల పరిధిలోని నడిగూడెం వెళ్లే దారిలో మూసీ నది నీరు అడ్డంగా ప్రవహిస్తూ ఉండడం తో ఇటుకుల పహాడ్ గ్రామానికి నకిరేకల్ మండలం లోని నడిగూడెం,ఓగోడు,వల్లభాపురం బొప్పారం,గుడివాడ,కాసనగోడు గ్రామాలకు మధ్య రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.దీంతో ఇరు మండలాల ప్రజలు మూసీ నది లో ఈదుతూ ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేసేవారు.ఎండాకాలం లో కూడా వాగులో నీరు ఉండడం తో దాదాపు 8 గ్రామాల ప్రజలు ఆ మార్గం గుండా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సుమారు 63 సంవత్సరాలుగా ఇబ్బంది పడుతూ ప్రయాణం చేస్తూ ఉన్నారు.ఈ సమస్యకు ఎలాగైనా పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఇంద్రకంటి సుమలత-శ్రీనివాస్ గ్రామపంచాయతీ పాలకమండలి ఆమోదంతో ఇటుకుల పహాడ్ నుండి నడిగూడెం మధ్యలో సిమెంటు గూనలు వేసి దాదాపు 1000 ట్రాక్టర్ల మొరంతో 500 మీటర్ల వారధిని నిర్మించారు.దీంతో 63 సంవత్సరాల శాలిగౌరారం- నకిరేకల్ మండలాల ప్రయాణికుల నిరీక్షణకు తెరపడింది.గ్రామ ప్రజల సమక్షంలో సర్పంచ్ ఇంద్రకంటి-సుమలత శ్రీనివాస్ ఆదివారం ఈ వారధి ప్రారంభించారు.దీంతో ఇరు గ్రామాల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుల్తాన్ ఎల్లయ్య, వార్డు మెంబర్లు అంబటి రమేష్, బీనబోయిన రామకృష్ణ, తాటిపాముల వినోదసురేష్, అంబటి ఉమా రామకృష్ణ,గైగుల్ల సంధ్య అంజయ్య,పాలవరపు నాగజ్యోతి శ్రీనివాస్,ఇంద్రకంటి చిన్న శ్రీనివాస్,రేఖల రాజ్ కుమార్, దండేపల్లి అనిల్,కాంచాని నాగరాజు,దేవాలయ కమిటీ చైర్మన్ లు సుదర్శన్,లక్ష్మయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో హిందూ సమ్మేళన కార్యక్రమం



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 19

చౌటుప్పల పురపాలిక కేంద్రంలో ఆదివారం రోజున హిందూ సమ్మేళనా సమితి ఆధ్వర్యంలో"హిందూ సమ్మేళనం' 'నిర్వహించడం జరిగింది. ఈ సమావే శానికి హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు కె.వి.బి కృష్ణారావు అధ్యక్షత వహించారు. మొదటగా త్రైలింగ ప్రాంత సామాజిక సంఘటన సేవావ్రత పూజ్యశ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామీజీ జ్యోతి ప్రకాశం చేసి సమ్మేళనం ను ప్రారంభించారు.మహిళా వక్తగా ప్రముఖ సామాజికవేత్త పర్వతం సంధ్యారాణి సమ్మేళనంలో ఉపన్యసించారు. హిందూ సమ్మేళన ముఖ్య వక్త తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ శ్రీ జిన్నా సత్యనారాయణ రెడ్డి మార్గదర్శనం చేశారు. హిందూ సమ్మేళనం సమితి ప్రధాన కార్యదర్శి కోసనం రాంరెడ్డి వందన సమర్పణ చేశారు.

# మాకు న్యాయం చేయండి అందుల ఆవేదన

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఏప్రిల్ 19.**

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కుంట్ల రాజిరెడ్డి జ్యోతిలు ఇద్దరూ అంధులైన భార్యాభర్తలు. వీరికి తండ్రి నుండి నాలుగు ఎకరాల భూమి సంక్రమించింది. భార్యాభర్తలు అంధులు కావడంతో బంధాలు బంధుత్వాలు మరిచిన సొంత చెల్లి మసీదు గూడెంకు చెందిన ఆకిటి మంజుల బావ సత్తిరెడ్డి ఈ భూమిపై కన్నేశారు. అన్నను ఆప్యాయంగా చూసుకుంటూనే కోట్ల విలువైన భూమిని నెమ్మదిగా కాజేశారు. అంధులైన దంపతులకు మాయమాటలు చెప్పి నాలుగున్నర ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అంతటితో ఆగని ఆ చెల్లి తల్లి కుంట్ల సత్తమ్మ నివాసముంటున్న ఇంటిపై కూడా కన్నేసింది. తండ్రి చనిపోయిన తర్వాత కొడుకులకు తల్లికి తెలియకుండా నకిలీ పత్రాలతో అధికారుల సహకారంతో ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకుంది. వృద్ధురాలైన తల్లిని ఇంటి నుండి వెళ్లిపో అంటూ భర్త కుమారులతో



కలిసి బెదిరిస్తుంది. అటు అంధుడైన సొంత అన్నను కన్నతల్లిని మోసం చేసిన చెల్లిపై చర్యలు తీసుకోవాలని, తమ భూమి, ఇల్లు ఇప్పించాలని బాధితులు గ్రామంలో చెల్లి ఇంటిముందు ఆందోళనకు దిగారు. బాధితులకు మద్దతుగా నల్గొండ జిల్లాకు చెందిన అందుల నాయకులు గ్రామస్తులు మద్దతు తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కుంట్ల వెంకట్ రెడ్డి, మాధవరెడ్డి, సుష్మా రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుర్కంటి భూపాల్ రెడ్డి,గుర్రం ప్రసాద్ రెడ్డి,కుంట్ల శివారెడ్డి, కంకల శ్రీకాంత్,అందులు క్రాంతి, సైదా వలి,వెంకన్న నల్లగొండ బ్లైండ్ యూనియన్ తరపున మద్దతు తెలిపారు.

# కాకా కుటుంబం 60 ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తోంది





**-యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బండి సదానందం యాదవ్**

**మందమర్రి ఏప్రిల్ 19 : (సామాజిక తెలంగాణ):**


స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) కుటుంబం గత 60 ఏళ్లుగా పెద్దపల్లి పార్లమెంటులో ప్రజలకు సేవలందిస్తోందని అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ పేర్కొన్నారు.ఆదివారం పాత బస్టాండ్ చౌరస్తాలో స్వర్గీయ మాజీ ఎంపీ,కేంద్ర మంత్రి వెంకటస్వామి, కళావతి దంపతుల పేరు మీద ప్రజలకు మజ్జిగ, పెరుగన్నశీ,చల్లని మంచి నీరు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకా వెంకటస్వామి తన జీవితమంతా పేద ప్రజల కోసం తపించాడని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు పెన్షన్ అందించిన గొప్ప నాయకుడు, సింగరేణి కార్మికులకు అనేక సమస్యలు పరిష్కరించిన మహానుభావుడు కాక వెంకటస్వామి అని అన్నారు.ఆయన బాటలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి,అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాడని అంతేగాక పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మొత్తం కుటుంబం ప్రజాసేవకే అంకితం అయ్యారని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో తన పదవులకు రాజీనామా ఏసి పోరాడిన గొప్ప నాయకుడు మంత్రి వివేక్ వెంకటస్వామి అని సూచించారు.ప్రస్తుతం మంత్రి హయంలో చెన్నూరు నియోజకవర్గం వేలకోట్ల రూపాయలతో అభివృద్ధిలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.విశాఖ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో వారు పదవిలో ఉన్నా లేకున్నప్పటికీ ప్రజలకు సేవలను కొనసాగించిన ఘనత కాక కుటుంబానిదని, సింగరేణి నష్టాల బాటలో ఉన్నప్పుడు ఎన్టిపిసి తో మాట్లాడి సింగరేణికి రుణాలు ఇప్పించి నష్టాలనుంచి ఘట్టెక్కించిన ఘనత వెంకటస్వామిదని, ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, స్థానిక ఎస్ఐ నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి రామ్ రెడ్డి మంద తిరుమల్,వడ్ల రాజయ్య, దుర్గయ్య,ఆటో యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు, వ్యాపారస్తులు ,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అభినవ వేమన శ్రీ కనకయ్య కావ్యాల ఆవిష్కరణ

**ఏప్రిల్ 19 : (సామాజిక తెలంగాణ):**

తెలుగు భాషా చైతన్య సమితి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ మల్లముల కనకయ్య గారు రచించిన కనకధార స్తబకము మరియు భాగ్యశ్రీ శతకం రెండు పుస్తకాలు ఆవిష్కరణ మహోత్సవం రవీంద్ర భారతి సమావేశ మందిరంలో జరిగింది ఈ సమావేశానికి సభాధ్యక్షులు ప్రముఖ అష్టావధాని ఆసుల భాను ప్రకాష్ వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆవిష్కర్త ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అభినవ వేమన కనకయ్య గారు యోగివేమన ప్రభావంతో కవి మిత్రులు శ్రీ మల్లముల కనకయ్య కనకధార స్తబకము రచించారు సామాజిక అంశాలతో కవి పండిత ప్రశంసలతో భాగ్యశ్రీ శతకాన్ని రచించారు. రెండు పద్య గ్రంథాల తెలుగు భాష వికాసానికి చైతన్యానికి దోహదం చేస్తాయి ఈ గ్రంథాల ప్రాశస్త్యాన్ని బట్టి వారిని అభినవవేమనగా మనం పిలుచుకోవచ్చు వారి కలం నుండి ఇదే విధంగా ఎన్నో రచనలు వస్తాయని ఆశిద్దాం విశిష్ట అతిథి అవధాని కంది శంకరయ్య మాట్లాడుతూ ఆట వెలది పద్యాలు సీస మాలిక పద్యాలు రాయడం చాలా కష్టంతో కూడుకున్న పని వారికి అపారమైన తెలివి ఉన్నందువలన పూర్వ గ్రంథాలు చదివిన వ్యక్తిగా





అనిపిస్తుంది కాబట్టి వారు ఇలాంటివి ఎన్నో సీసమాలికలు ఆటవెలది పద్యాలు రాయాలని వేమనలాగా సామాజిక స్పృహతో మరి అన్ని పద్యాలు రాస్తారని వారిని అభినందించారు ఆత్మీయ అతిథులు ప్రముఖ కవి విమర్శకులు శ్రీ రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ తెలుగువారికి పద్యం సొంతం ఆ విధంగానే కనకయ్య గారు ఎన్నో పద్యాలు రాసి బాలలపై మరిన్ని పద్యాలు రాయాలని వారిని కొనియాడారు రెండు గ్రంథాల రచయిత కనకయ్య మాట్లాడుతూ నేను ఏమి రాసిన సామాజిక శివతోనే సమాజానికి ఉపయోగపడే పద్యాలు గ్రంథాలు రాస్తానని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో బంద కాడి అంజయ్య అవధాని, లక్ష్మయ్య, మంచినీళ్ళ సరస్వతి రామ శర్మ అవధానిని, ప్రముఖ కవి విమర్శకులు శ్రీ గంటా మనోహర్ రెడ్డి, రాధాకుసుమ సుమారు 50 మంది పైగా పద్యాలు కవితలు చదివి సభను జయప్రదం చేశారు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 65 కిలోల కేటగిరిలో గోల్డ్ మెడల్ కీర్తన్, సిల్వర్ మెడల్ ను సాధించిన గౌరవ్ ను అభినందించిన వస్తాద్ (ఖలీఫా)



**ఏప్రిల్ 19 బల్కంపేట్ (సామాజిక తెలంగాణ)**

రెండవ పూలే అంబేద్కర్ రెజ్లింగ్ కాంపిటీషన్ 18వ తేదీ నాడు సంగీత థియేటర్ పక్కన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి వందలాదిమంది కుస్తీ పైల్వాన్లు పాల్గొన్నారు ఇందులో భాగంగా బల్కంపేట శ్రీ వీర హనుమాన్ వ్యాయామశాల నిర్వహకులు బి రాజేశ్వర్ వస్తాద్ (ఖలీఫా) ట్రైన్ చేసిన కుస్తీ పైల్వాన్ కుర్రవాళ్ళు కాంపిటీషన్లో 65 కిలోల ఓపెన్ కేటగిరీలో కీర్తన్ గోల్డ్ మెడల్ 65 కిలోల ఓపెన్ కేటగిరిలో గౌరవ్ సిల్వర్ మెడల్ సాధించారు, వస్తాద్ (ఖలీఫా) కుస్తీ పోటీలలో రాణించిన కీర్తన్, గౌరవ్ లను ప్రత్యేకంగా అభినందించారు, యువత అన్ని క్రీడల్లో రాణించాలని ప్రతి ఒక్కరు మంచిగా మీకు జామనే వ్యాయామాలు చేయాలని మంచి దేహదారుఢ్యంతో ఉండాలని కుర్రవాళ్ళు మరెన్నో మెడల్స్ సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో (ఔ౯ాఖీ) తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ అభిలాష్ బాబే, కుస్తీల కోచ్ ఇమ్రాన్ ఖాన్, (ఎణూాఔూ) జనరల్ సెక్రటరీ నజర్ బిన్ అలీ కులగి, స్పాన్సర్స్ ఎస్ వినయ్ కుమార్, ఎస్ రాధిక తదితరులు పాల్గొన్నారు

## కరాటే తో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది




**హైదరాబాద్, ఏప్రిల్ 19, సామాజిక తెలంగాణ:-**

కరాటే అభ్యసించడం వల్ల శరీర అవయవాలు గట్టిపడి మనిషి దృఢంగా తయారవుతారు. తద్వారా ఆత్మ విశ్వాసం పెరుగుతుందని కరాటే నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగానే యోధ గుర్జా రియో కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ఘాట్ డివిజన్ లోని మాధవ నగర్ కమ్యూనిటీ హాల్ విద్యార్థినీ విద్యార్థులకు కరాటే బెల్టు పోటీలను కరాటే మాస్టర్ డి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ఈ పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ ఒక కరాటే ప్రోగ్రామ్ని నిర్వహిస్తున్నారు ఈరోజు బెల్ట్ గెలుచుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు రేపటి భవిష్యత్తులో భాగంగా డిస్ప్లే మరియు ఆత్మరక్షణ ఎలా ప్రవర్తించాలోనేర్పించడం జరుగుతుంది అని వారు కొనియాడారుఈ యొక్క కార్యక్రమంలో యోధ గుజ్జారియో గ్రాండ్ మాస్టర్ జి విట్టల్ స్టేట్ ప్రెసిడెంట్ రాధా శ్యాంత్రివారి ప్రధాన కార్యదర్శి ఎం రఘు కుమార్ సీనియర్ కరాటే మాస్టర్ ప్రవీణ్ శ్రీకాంత్ విజయ్ విజయ్ సేనా రెడ్డి పల్లెల నరసింహారెడ్డి రాజేష్ యాదవ్ విక్రమ్ రాజుతదితరులు పాల్గొన్నారు

## ఇరిగి బొందయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

**- దూదిపాల శ్రీనివాసరెడ్డి ఈపీసీసీ సభ్యులు మాజీ పాక్స్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి**



**సామాజిక తెలంగాణ**

కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన ఇరిగి బొందయ్య గత శనివారం మరణించడం జరిగింది ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ మృతుడి కుటుంబానికి 30000 రూపాయలు ఆర్థిక సాయం చేస్తూ మృతుడి కుమారుడు ఇరిగి నగేష్ కి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి దాసరి బాలకృష్ణ వార్డు మెంబరు కలగొని రమేష్ శేవ్య మదార్ ఏదుల్ల కృష్ణయ్య ఏదుల్ల యేసయ్య ఏదుల్ల గోవింద్ పంది నగేష్ ఏదుల్ల బుచ్చయ్య పలువు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## పురుగుమందు తాగి కార్మికుడు మృతి


- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి కూలి పనికి వచ్చి విషాదం.
- కురవి పోలీసులు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేత.



కురవి, ఏప్రిల్ 19 సామాజిక తెలంగాణ): కూలి పనుల నిమిత్తం వచ్చి పనిచేస్తున్న ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు పురుగుమందు తాగి మృతి చెందిన ఘటన కురవి మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడ జిల్లా నివాసి హిడ్మా సోరి (46) బలపాల గ్రామంలో మామిడికాయలు కోయుటకు కూలి పనికి వచ్చి పనిచేస్తున్నాడు. మృతుడికి ప్రతి రోజు రాత్రి తేనే తాగే అలవాటు ఉండగా, గురువారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తేనే అనుకొని పక్కనే ఉన్న డబ్బాలోని పురుగుమందును ప్రమాదవశాత్తు తాగాడు. గంట తర్వాత కడుపు నొప్పితో ఇబ్బందిపడుతూ తాను తాగింది పరిశీలించగా అది పురుగుమందు అని గ్రహించాడు. వెంటనే తనతో పాటు కూలి పనికి వచ్చిన బంధువులకు విషయం తెలియజేశాడు. అనంతరం వారు హిడ్మా సోరిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా శుక్రవారం తెల్లవారుజామున 1.30 గంటలకు మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి అల్లుడు ముడమి దేవా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మృతుడి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, మృతదేహాన్ని దంతేవాడ జిల్లా తరలించేందుకు కురవి పోలీసులు రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కురవి రెండో ఎస్సై జయకుమార్, పీసీలు హరిబాబు, రమేష్ పాల్గొన్నారు. మానవత్వం చాటుకున్న కురవి పోలీసులకు ప్రజలు అభినందనలు తెలిపారు .

## ఏప్రిల్ నెలలోనే భానుడి ప్రతాపం

- భానుడి భగభగలకు వణుకుతున్న జనం
- రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు
- నిర్మానుష్యంగా మారిన వీధులు



నాగార్జునసాగర్ మార్చి 19 సామాజిక తెలంగాణ నాగార్జునసాగర్ పట్టణంలో ఎండలు మండిపోతున్నాయి.గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగడంతో సాగర్ ప్రాంతం నిప్పుల కొలిమిని తలపిస్తోంది.ఉదయం 8 గంటల నుండే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటం తో జనం బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు వీస్తుండటంతో పట్టణంలోని ప్రధాన రహదారులు,పైలాన్ కాలనీ,హిల్ కాలనీ ప్రాంతాలు జనం లేక వెలవెలబోతున్నాయి. అత్యవసర పనుల నిమిత్తం బయటకు వచ్చే వారు,ఎండ వేడి నుంచి ఉపశమనం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాగర్ ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకుల సంఖ్య ఎండ ప్రభావంతో గణనీయంగా తగ్గింది.అటు దినసరి కూలీలు,చిరు వ్యాపారులు ఎండ తీవ్రతకు పనులు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కొబ్బరి నీళ్లు,పుచ్చకాయల దుకాణాల వద్ద జనం రద్దీ కనిపిస్తోంది.ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.ముఖ్యంగా వృద్ధులు,చిన్న పిల్లలు మధ్యాహ్నం పూట బయటకు రావొద్దని,డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి తగినన్ని నీళ్లు,మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని సూచించారు,రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ నూతన ఇల్లు ప్రారంభోత్సవములో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19: జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీలో 1వ వార్డు నందు 1వార్డు ఇంచార్జ్ తెలుగు తాయప్ప గారి ఆహ్వానం మేరకు టి .కృష్ణ గారి నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవంలో పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్స్ ఎస్ మద్దిలేటి, చిన్ని కృష్ణ, మహబూబ్ పాషా, మాజీ కౌన్సిలర్ బోయ లక్ష్మన్న, 14 వార్డు ఇంచార్జ్ మేస్త్రి శీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలుగు ఈరన్న,పవనం పల్లి రాముడు,తెలుగు రాముడు, రఫీ,మాల మల్లికార్జున్,తెలుగు నరసింహులు,కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ డి సూర్యచంద్ర, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు .

# మైండ్ ఫోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా సమ్మర్ క్యాంప్



హైదరాబాద్, ఏప్రిల్ 19, సామాజిక తెలంగాణ:- మాధవ నగర్ ప్రెసిడెంట్ గోపాల్ ముదిరాజ్ చేతుల మీదుగా మైండ్ 4 ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 27 తారీకు నుండి మే 2 తారీకు వరకు మాధవ నగర్ లో నిర్వహించే మెగా సమ్మర్ క్యాంప్ యొక్క కరపత్రముల ను ప్రెసిడెంట్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గోపాల్ ముదిరాజ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాలంలో పిల్లలకు తల్లిదండ్రుల యొక్క విలువ సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి చదువులో ఉన్నటువంటి ఒత్తిడిలను ఎలా అధిగమించాలి మారుతున్న సమాజం అనుగుణంగా పిల్లల్లో వచ్చేటువంటి మార్పులను గుర్తించలేక ,ఉన్నతమైన చదువులు చదివినప్పటికీ ఇలాంటి జాబ్స్ రాక చాలామంది నిరుద్యోగ మిగిలిపోతూ అనేక రకాల వ్యసనాలకు బానిసలు అవుతున్నారు ఇలాంటి సందర్భంలో పిల్లల యొక్క మానసిక, శారీరక పరివర్తనలో వచ్చేటువంటి మార్పులకు ఇలాంటి సమ్మర్ క్యాంప్స్ తప్పకుండా అవసరమని అన్నారు వారీ ఆధ్వర్యంలో మాధవ నగర్ లో మైండ్ 4 ఫౌండేషన్ సహకారంతో నిర్వహించడం చాలా సంతోషకరమని ఆశ భావం వ్యక్తం వ్యక్తం చేశారు ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు పన్నాల మురళీధర్, మీనా ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ కొండల పులి, మల్లయ్య చక్రిధర్ ,శంకరాచారీ, బాబు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు ఈ ఆర్గనైజేషన్ నిర్వహించేటువంటి వ్యక్తులు ఉన్నతమైన ప్రొఫెషన్స్ లో ఉంటూ సైకాలజిస్ట్ బిజినెస్ ట్రైనింగ్ ఎక్స్పర్ట్స్ వేదిక్ మాథ్స్ ఎక్స్పర్ట్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఎక్స్పర్ట్స్ కౌన్సిలింగ్ కెరీర్ గైడ్ ఎక్స్పర్ట్స్ వంటి అద్భుతమైన హోదా లో ఉన్నటువంటి వ్యక్తుల చేత ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి మాధవ నగర్ చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్నటువంటి తల్లిదండ్రులు మీయొక్క పిల్లలని ఈ మెగా సమ్మర్ క్యాంపులో జాయిన్ చేసి మీ పిల్లల యొక్క మార్పును ప్రత్యేకంగా చూడాలని ప్రతి ఒక్కరికి పిలుపునిస్తున్నాము అని మాధవ నగర్ ప్రెసిడెంట్ గోపాల్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యమాల ముద్దుబిడ్డ నిస్వార్థపరుడు కల్మషం లేని వ్యక్తి దేవని రమేష్ మాదిగ దళిత రత్న గ్రహీతను ఘనంగా సన్మానించు గ్రామ అధ్యక్షులు నీరడి సహదేవ్ మాదిగ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుంచి ఉద్యమంలో ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడుపుకుంటూ వస్తున్న దేవని రమేష్ మాదిగ ఉద్యమాభి వందనాలు. విద్యార్థి దశ నుండి అనేక కార్యక్రమంలో పాల్గొని ఎన్నో అవమానాలు ఎన్నో అణిచివేతలు అనుభవించుకుంటూ ఆర్థిక స్వేచ్ఛ లేక ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు దళిత రత్న అవార్డుతో తెలంగాణ ప్రభుత్వం సత్కరించడం ఇలాంటి అవార్డు మన జాతి బిడ్డకు రావడం చాలా సంతోషంగా ఉంది అని వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామ గౌరవ సలహాదారులు బండారు ఉమేష్ చంద్ర మాదిగ మాట్లాడుతూ దళిత జాతి ముద్దుబిడ్డ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగకీ దళిత రత్న అవార్డు ఇచ్చినందుకు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు డి ఎన్ సహదేవ్ మాదిగ గారి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఒక పాటతో కూడా ఆయన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ సుదీర్ఘంగా దళిత ఉద్యమాలలో పని చేస్తున్న తనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేత అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని ఈ అవార్డు తనలో బాధ్యతను పెంచిందని ఇక మును ముందు ఇలాగే కొనసాగిస్తానని నాతో పాటు ఉద్యమాల్లో పాలుపంచుకున్న వారికి, అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నాపై అభిమానంతో ఉద్యమ స్ఫూర్తితో సన్మానించిన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు డిఎన్ శ్యాం ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారులు బండారి కురుమూర్తి మాదిగ, బండారి ఉమేష్ చంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బోరెల్లి స్వాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధికార ప్రతినిధి నాగపూర్ రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బోరెల్లి నరసింహ మాదిగ, బండారు మహేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## కెఎంపి హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి 100 కేజీల పెరుగు అందజేసిన ఎస్పిఆర్ పాఠశాల



సామాజిక తెలంగాణ కొండమల్లేపల్లి మండలం ఏప్రిల్ 19 కొండపల్లి మండల కేంద్రంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు నిర్వహిస్తున్న చలివేంద్రానికి భారీ ఎత్తున స్పందన పట్టణ ప్రజలు దాహార్తిని తీరుస్తున్న దాతలు ఒకరిని చూసి మరొకరు మంచి చేయడానికి పోటీ తత్వంతో మంచి చేయడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయం ఎండకాలం మండు టెండలు సమీపిస్తున్న వేళ కొండమల్లేపల్లి పట్టణం లో బస్టాండు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేఎంపి హెల్పింగ్ హాండ్స్ చలివేంద్రానికి దాతలు ముందుకు వచ్చి ఇటు పట్టణ ప్రజలకు అటు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తో మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మంచి పనుల్లో మమ్మల్ని భాగస్వామ్యం చేస్తున్న కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు కొండమల్లేపల్లి పట్టణ ప్రజలు ప్రయాణికులు దాతలు అభినందనలు తెలియజేస్తున్నారు ఎస్పిఆర్ పాఠశాల యజమాన్య శ్రీ వెంకటేశ్వర కళాశాల నిర్వాహకులు చలివేంద్రానికి 100 కేజీల పెరుగును అందజేసి 2000 వేల మందికి పైగా పాదాచారులు ప్రజలకు మజ్జిగను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పిఆర్ పాఠశాల డైరెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని ఇటువంటి సేవా కార్యక్రమంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు ఈ సందర్భంగా కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ నిర్వహణ ఎస్వీఆర్ పాఠశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో వెంకన్న సునీత రెడ్డి విప్లవ రెడ్డి వెంకట్ రెడ్డి నరేష్ కేఎంపి హెల్పింగ్ ఫ్యాన్స్ నిర్వహాలు ఏరుకొండ రాము, కూన భానుచందర్ తదితరులు పాల్గొన్నారు

# డీలిమిటేషన్ ముసుగులో బిజెపి కొత్త నాటకం

**-దక్షిణ భారతదేశ భవిష్యత్తును ఉత్తర భారతదేశం నిర్దేశించాల్నా**
**- బిజెపి చేస్తున్న కుటిల నీతి ఇదే**
**-దాన్ని నిరోధించడానికి చొరవ చూపిన రేవంత్ రెడ్డికి హాట్సాఫ్**



తిరుపతి /హైదరాబాద్/ సామాజిక తెలంగాణ పొలిటికల్ బ్యూరో
డీ లిమిటేషన్ ద్వారా దక్షిణ భారతదేశాన్ని ఉత్తర భారతదేశం కబళిస్తుంది అనేదాంట్లో ఏమాత్రం సందేహం లేదు. అలాంటి పరిస్థితుల్లో ముందుగానే గ్రహించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాన్ని నిరోధించడానికి ప్రతిపక్షాలందరిని ఐక్యశీ చేసే బిల్లు ను వ్యతిరేకించడానికి కృషి చేయడంలో ప్రముఖ పాత్ర వహించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపాలని టిపిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా పొదిల వెంకట్ అన్నారు. ఆయన ఆదివారం తిరుపతిలో విలేకరులతో మాట్లాడుతూ మహిళా బిల్లు ముసుగులో మోడీ ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లు ను కూడా పాస్ చేయించి ఉత్తర భారతదేశంలో అధిక ఎంపి సీట్లు పెంచుకునేందుకు వీలుగా డి లిమిటేషన్ రూపంలో దక్షిణ భారతదేశ ప్రజలపై రుద్దాలని చూశాడని ఆయన అన్నారు. జనాభా నియంత్రణలో దక్షిణ భారతదేశం గత 40 సంవత్సరాలలో కేవలం 11 కోట్లు పెరుగుతే కేవలం ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 11 కోట్లు జనాభాను పెంచి దక్షిణ భారతదేశ రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కేరళ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు సమానంగా ఒక ఉత్తర్ ప్రదేశ్ జనాభాను పెంచిందని మిగతా రాష్ట్రాలలో జనాభా పెరిగిన విధంగా సీట్లు అధికంగా వస్తే అది ఉత్తర భారత దేశ ఆధిపత్యానికే ఉంటుందని ఆయన ఉదహరించారు. అంటే భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే దక్షిణ భారతదేశంలోని ఎంపీ సీట్లతో సంబంధం లేకుండా కేవలం ఉత్తర భారత దేశంలో ఉన్న ఎంపీలతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం కుటిల నీతి ప్రదర్శిస్తుంది. ఇప్పుడు గనక దక్షిణ భారతదేశ ప్రజలు దీన్ని పసిగట్టి కట్టడి చేయకపోతే రాబోయే 50 సంవత్సరాల లో ఉత్తర భారత దేశ ప్రజలకు అధోగతి అవుతుందని వెంకట్ అన్నారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మహిళ బిల్లు అని చెప్పి మహిళల వ్యతిరేకులైన వారే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారని ఇప్పటిదాకా అబద్ధాలు పలుకుతున్న బిజెపి నాయకులు డీ లిమిటేషన్ వెనకాల ఉన్న మతలబ్ ఏంటో ప్రజలకు వివరించగలరా అని ఆయన సవాల్ చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పచ్చి మోసగాడని నరేంద్ర మోడీ మోచేతి నీళ్లు తాగే కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకించలేకపోతున్నాడని వెంకట్ మండిపడ్డారు. దక్షిణ భారతదేశానికి జరగబోయే నష్ట నివారించడానికి మేధావులు విద్యావంతులు జర్నలిస్టులు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకట్ అన్నారు.

# బానోత్ సతీష్ కుటుంబానికి తోడుగా నిలిచిన బంచరాయితండ హెల్పింగ్ హ్యాండ్స్

**-వడదెబ్బతో మృతి చెందిన సతీష్ కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయం.**



కురవి ఏప్రిల్ 19 సామాజిక తెలంగాణ ):
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బానోత్ సతీష్ (తండ్రి బిక్కు) వడదెబ్బకు గురై మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ కష్టసమయంలో గ్రామంలోని "హెల్పింగ్ హ్యాండ్స్" సేవా బృందం ముందుకు వచ్చి మానవతా విలువలను చాటుకుంది. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సతీష్ కుటుంబానికి రూ. 20,000లను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, ఏప్రిల్ 11 రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందని తెలిపారు. ప్రతిరోజూ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సతీష్, ఆ రోజు కూడా సాధారణంగానే పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. అయితే రాత్రి అకస్మాత్తుగా అస్వస్థతకు గురై వాంతులు, విరోచనాలతో బాధపడుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని వివరించారు. సతీష్‌కు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబం పూర్తిగా అతని ఆదాయంపై ఆధారపడి ఉండటంతో, అతని మరణం వారి జీవనాధారాన్ని కుదిపేసింది. ఈ నేపథ్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు స్పందించి వెంటనే సహాయం అందించడం గ్రామ ప్రజల ప్రశంసలను అందుకుంది. గత 7 సంవత్సరాలుగా ఈ హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించడం, పేద కుటుంబాల్లో మరణాలు సంభవించినప్పుడు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి. "ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఎవరికైనా కష్టం వస్తే ముందుండి సహాయం అందిస్తాం" అని గ్రూప్ సభ్యులు స్పష్టం చేశారు. బంచరాయితండలోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నిలబడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగడం సమాజంలో సహానుభూతి, పరస్పర సహకార భావనలను మరింత బలపరుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# రామగుండం లో బిఆర్ఎస్ లో మూడు ముక్కలాట

**-ముగ్గురు మధ్యలో నలిగిపోతున్న బిఆర్ఎస్ కార్యకర్తలు**
**-ఒక గ్రూపు కు సంబంధించిన కార్యకర్తలు మరొక గ్రూపు నాయకుని పై బహిరంగనే ఆరోపణలు చేస్తున్నారు**
**-మా నాయకుడే గొప్పవాడు అంటూసొంత డబ్బా కొడుతున్న కార్యకర్తలు**
**-ఏ కార్యకర్త కష్టాన్ని తీర్చని నాయకులు**

ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
రామగుండం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గత 20 ఏళ్ల నుండి కరుడుగట్టిన గులాబీ సైనికునివలె అభిమానాలు కార్యకర్తలు ఉన్నారు రామగుండం లో ఉన్న ముగ్గురు నాయకులు గ్రూపు వివాదాల వలన ఈ కార్యకర్త ఎవరికి పని చేయాలని అయోమయంలో ఉన్నారు ఏ నాయకుడితోటి మాట్లాడితే ఇంకొక గ్రూప్ నాయకుడు కార్యకర్తలను పట్టించుకోవడం లేదు కార్యకర్తలు కూడా నిరుత్సాహానికి లోనవుతూ పార్టీలో కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు ఒక పార్టీకి సంబంధించిన ఒక గ్రూపు నాయకుడు ప్రోగ్రాం చేస్తే ఇంకొక ఇద్దరు గ్రూపుకు సంబంధించిన లీడర్స్ ఆ కార్యక్రమంలో పాల్గొనలేదు. కావున ఇక్కడ పార్టీ నీరుగారి పోయే పరిస్థితి ఏర్పడుతున్నది. కావున వెంటనే హై కమాండ్ కేసీఆర్ కేటీఆర్ దృష్టి పెట్టి రామగుండం లీడర్లందరినీ ఒక తాటి మీకు తీసుకువచ్చి సమన్వయపరిచాలీ రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీవిజయం ఢంక మోగిస్తుందని చెప్పి నా కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు కావున వెంటనే రామగుండం నియోజకవర్గంలో దృష్టి సారించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు కార్యకర్తలు.

# స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ ఎండి అన్యపు ప్రభు ముదిరాజ్

**-యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న అన్యపు ప్రభు ముదిరాజ్ దంపతులు**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 19 (సామాజిక తెలంగాణ):
స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అన్యపు ప్రభు ముదిరాజ్ తెలిపారు. ఆదివారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని అన్యపు ప్రభు ముదిరాజ్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్ష్మీనరసింహ స్వామి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబంపై స్వామివారి దీవెనలు నిలవాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, స్వామివారి ఆశీస్సులతో రియల్ ఎస్టేట్ రంగం కూడా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ఎస్సీ రిజర్వేషన్ వస్తే జిహెచ్ఎంసి ఎన్నికల్లో బరిలోకి - బొల్లు సంజయ్ కుమార్

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీస్సులతో ముందుకు**
**- విద్యార్థి నాయకత్వం నుంచి సేవా కార్యక్రమాల దిశగా ఎదుగుదల**
**ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మార్గదర్శకత్వంలో ఎదుగుదల**
**-టిఎన్ఎస్ఎఫ్‌లో 10 సంవత్సరాల సేవ**
**-యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీగా 4 సంవత్సరాల సేవ**
**-విద్యార్థులకు ఉచిత సీట్లు, ఆర్థిక సహాయం**
**-సేవా, దైవ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 19(సామాజిక తెలంగాణ)
జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తే తాను పోటీకి సిద్ధంగా ఉన్నట్లు యువ నాయకుడు బొల్లు సంజయ్ కుమార్ (బంటి) తెలిపారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన, అప్పటి నుంచే ప్రకాశ్ గౌడ్ మార్గదర్శకత్వంలో పనిచేస్తూ సన్నిహిత అనుచరుడిగా కొనసాగుతున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కుడిభుజంగా నిలుస్తూ, ఆయన సూచించిన ప్రతి కార్యక్రమాన్ని నిబద్ధతతో అమలు చేస్తూ యువ నాయకుడిగా గుర్తింపు పొందారు. తనపై ఎమ్మెల్యే ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. టిఎన్ఎస్ఎఫ్‌లో టౌన్ అధ్యక్షునిగా నాలుగు సంవత్సరాలు పనిచేసిన అనంతరం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆరు సంవత్సరాలు విద్యార్థి విభాగంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. అదనంగా యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీగా నాలుగు సంవత్సరాలు సేవలందించారు. ఈ కాలంలో విద్యార్థులకు ఉచిత సీట్లు కల్పించడం, ఆర్థిక సహాయం అందించడం, పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మంచి గుర్తింపు సాధించారు. దైవ కార్యక్రమాల్లో కూడా ముందుండి పాల్గొంటూ, సమాజ సేవలో చురుకుగా వ్యవహరిస్తున్న ఆయన ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు .

# కాంగ్రెస్ పార్టీలో సర్పంచుల చేరికలు

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన కోనరావుపేట మండలం నిమ్మపల్లి, గొల్లపల్లి, మరిమడ్ల గ్రామ సర్పంచ్ లు, వార్డు సభ్యులు**
**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి
నిమ్మపల్లి గ్రామ సర్పంచ్ కమ్మరి స్వప్న నాగరాజు, గొల్లపల్లి గ్రామ మాడుగుల ఆమని శ్రీకాంత్,మరిమడ్ల గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ కోల స్వాతి శ్రీనివాస్ లు నిమ్మపల్లి గ్రామ వార్డు సభ్యులు మ్యాదరి రాఘవేందర్, దేవయ్య, పూజారి లావణ్య లింబయ్య లు, నిమ్మపల్లి అంబేద్కర్ యువజన అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్, కట్కేల నాగరాజు, మ్యాదారీ మోహన్ స్వామి, గొల్లపల్లి యాదవ సంఘం నాయకులు నూనె అంజయ్య, నూనె నడిపి అంజయ్య, నూనె చిన్న అంజయ్య, కొండి మహేందర్, యూత్ అధ్యక్షులు వెంకటేష్ లు సుమారు 200 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు .

# బండారు యాదమ్మ కుటుంబానికి డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ ఆర్థిక సాయం






శాలిగౌరారం, ఏప్రిల్ 19, (సామాజిక తెలంగాణ):-
శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన బండారు యాదమ్మ అనారోగ్యం తో ఇటీవలే మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ యాదమ్మ కుటుంబాని కి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆలేటి పంపించిన ఆర్థిక సాయాన్ని పలువురు ఆదివారం యాదమ్మ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కారుపాటి అంబేద్కర్,బాకీ వెంకటయ్య,ఎరుకల గణేష్,బట్ట రఘు తదితరులు పాల్గొన్నారు.

## జన గణన శిక్షణ తరగతులు



అధిబాట్ల /సామాజిక తెలంగాణ న్యూస్ /ఏప్రిల్ 19
మే 11 నుండి జరిగే జన గణన కార్యక్రమం గురించి ఆదిభట్ల సర్కిల్-15 లోని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ నందు సూపర్వైజర్లకు మరియు ఎన్యూమరేట్ లకు తేదీ 18 -4 - 2026నుండి 23 -4 -2026 వరకు బ్యాచుల వారీగా శిక్షణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ మరియు చార్జీ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి, ప్రారంభించినారు. జన గణన గురించి జోనల్ కమిషనర్ చంద్రకళ డిప్యూటీకమిషనర్ సత్యనారాయణ రెడ్డి ఎన్యూమరేట్లకు, సూపర్వైజర్లకు జన గణన కార్యక్రమము ఎలా నిర్వహించాలని అనే అంశం గురించి సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు డి స్వర్ణకుమార్ , డి ఈ (ఎస్ డబ్ల్యూ ఎం ) యోగేందర్ ఏఈఈ , సాయిరాం, రాధిక లు మరియు శ్రీనివాసులు ఎ ఎం సి, మల్లిక ,స్వామి టి ఐ లు మరియు శ్రీనివాసరెడ్డి,రాజు కంప్యూటర్ ఆపరేటర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ జ్యోతులు పూలే-అంబేద్కర్



నల్లగొండ, ఏప్రిల్ 19 సామాజిక తెలంగాణ
అస్పృశ్యత, అంటరానితనం, సామాజిక దోపిడీ వంటి అసమానతలపై అక్షర యుద్ధం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక విప్లవ జ్యోతులని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. అబ్బాస్ కొనియాడారు.నల్లగొండ టీఎన్జీవో భవన్‌లో జరిగిన "పూలే--అంబేద్కర్ జనజాతర" సభలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ, పూలే విద్యను సామాజిక విముక్తి సాధనంగా భావించి అణగారిన వర్గాల సాధికారతకు పునాది వేయగా, అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని స్థాపించారని తెలిపారు.రాష్ట్ర విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య మాట్లాడుతూ, రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులు సామాజిక న్యాయానికి పునాది అని పేర్కొన్నారు. ప్రముఖ న్యాయవాది దర్శనం నరసింహ పూలే--అంబేద్కర్ ప్రతిపాదించిన మానవ గౌరవం, సమానత్వం శాశ్వత మార్గదర్శకమని అన్నారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, ఎస్సీ--ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, భూహక్కులు, ఇళ్ల స్థలాలు, స్మశాన వాటికల కోసం ఉద్యమాలు నిర్వహించామని, కులాంతర వివాహితులకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, కళాకారులు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## సొంత ఖర్చుతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆర్టీసీ డ్రైవర్ మాల బుడ్డన్న

**-బుడ్డన్నను శాలువాతో సత్కరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహులు, కౌన్సిలర్ శివ**



సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 19:
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల బస్ స్టాప్ వద్ద 9వ వార్డు నివాసి, ఆర్టీసీ డ్రైవర్ మాల బుడ్డన్న తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు చలివేంద్రాన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ!ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ, సమాజం పట్ల బాధ్యతతో తన సొంత సంపాదనను ప్రజల దాహార్తిని తీర్చడానికి వెచ్చించడం బుడ్డన్న సేవా గుణానికి నిదర్శనమని. అనంతరం బుడ్డన్నను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాల లక్ష్మన్న, 9వ వార్డ్ కౌన్సిలర్ శివ బుడగ జంగాల అశ్వమారెప్ప, డ్రైవర్ ఈరన్న,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మాల వీరేష్, బి ఆర్ ఎస్ వీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ నరేష్, శేఖర్ పాల్గొన్నారు .

## వెల్జాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



తలకొండపల్లి, ఏప్రిల్ 19 సామాజిక తెలంగాణ
వెల్జాల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాపన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి భవిష్యత్ తరాలకు వివరించాలని సూచించారు. గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని ప్రకటించారు.కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్, మాజీ ఎంపీపీ లక్ష్మిదేవి రఘురాములు, మాజీ సింగిల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, అంబాజీ, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఈయూఐని బలోపేతం చేయాలి



ఆమనగల్లు, ఏప్రిల్ 18 సామాజిక తెలంగాణ
తెలంగాణలో ఎన్ఎస్ఈయూఐని బలోపేతం చేయాలని ఎన్ఎస్ఈయూఐని జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని గాంధీభవన్ కి తొలిసారి విచ్చేసిన సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ ఆయనకు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఈయూఐ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతోపాటు కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ఎన్ఎస్ఈయూఐ నాయకులు ముందుకు సాగాలన్నారు.

## హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



తిప్పర్తి, ఏప్రిల్ 19 సామాజిక తెలంగాణ
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం తిప్పర్తి సబ్ మార్కెట్ యార్డ్‌లో జరిగిన హమాలి కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది హమాలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద భీమా, మౌలిక వసతులు, మంచినీరు, టెంటులు కల్పించాలని, కూలీ రేట్లను పెంచాలని కోరారు.అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు విధివిధానాలను వెంటనే ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, డివైఎఫ్ఐ కార్యదర్శి పోకల శశిధర్, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు కొత్తపల్లి రవి, చనగోని నాగరాజు, ఏశబోయిన లింగయ్య, దోడోని జనయ్య, దరమళ్ళ యాదయ్య, యల్లయ్య, సాంబయ్య, భద్రయ్య, ఆశోక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆత్మగౌరవమే లక్ష్యం

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



ఆమనగల్లు, ఏప్రిల్ 19 సామాజిక తెలంగాణ
పేదల ఆత్మగౌరవమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కడ్తాల్ మండలం సాలార్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకొస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు. పనుల పురోగతిని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులను ప్రభుత్వం జమ చెస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, పిసిసి సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్య నాయక్, స్థానిక నాయకులు ఇక్బాల్ పాషా, సిలారి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘంపై కుట్రలను సహించేది లేదు



అమనగల్లు, ఏప్రిల్ 19 సామాజిక తెలంగాణ
అమనగల్లు అంబేద్కర్ యువజన సంఘాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొందరు స్థానికేతరులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ, అనధికారిక సమావేశాలు నిర్వహిస్తూ సంఘాన్ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారు. ఈ అనధికారిక కమిటీకి తమ అసలైన అంబేద్కర్ యువజన సంఘానికి ఎటువంటి సంబంధం లేదని అధ్యక్షుడు వగ్గు మహేష్, ప్రధాన కార్యదర్శి ఎనుమల్ల రమేష్ స్పష్టం చేశారు. విగ్రహ ఏర్పాటు మరియు భవిష్యత్తు కార్యాచరణపై తమ కమిటీ సభ్యులతో చర్చించి త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని, ఇటువంటి అసాంఘిక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది హెచ్చరించారు.

# బిజినెస్

## యమహా సరికొత్త బైకు



**న్యూఢిల్లీ,**
ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ యమహా మోటర్ మరో స్కూటర్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ఫాస్కినో 125 ఎఫ్‌ఐ హైబ్రిడ్ మాడల్ ప్రారంభ ధర రూ.76,500గా నిర్ణయించింది. డిస్క్ బ్రేక్ కలిగిన మాడల్ ధర రూ.88 వేలు కాగా, టాపెండ్ మాడల్ రూ.95,200. ఇప్పటికే ఇలాంటి స్కూటర్లు దేశవ్యాప్తంగా 15 లక్షలకు పైగా ఉన్నాయి.తాజాగా విడుదల చేసిన ఈ మాడల్‌ను మరింత ఆధునీకరించి, టెక్నాలజీ పరంగా భారీ మార్పులు చేసినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 125 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ స్కూటర్ ఎయిర్-కూల్డ్, సైలెంట్-స్టార్ టెక్నాలజీతో తీర్చిదిద్దింది. 2015లో 110 సీసీ సామర్థ్యం కలిగిన ఇంజిన్‌తో ప్రవేశపెట్టిన సంస్థ..ఆ తర్వాతి క్రమంలో దీనిని 125 సీసీకి పెంచింది. యమహా తన తొలి హైబ్రిడ్ స్కూటర్‌ను 2021లోనే ప్రవేశపెట్టింది.

## హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..

బంగారం ధరలకు యుద్ధం సెగ గట్టిగానే తాకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం నిలకడగా ఉన్న ధరలు భవిష్యత్తులో తీవ్ర ఊగిసలాట భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ వృద్ధిలో మందగమనం, మారుతున్న ద్రవ్య విధాన అంచనాల నేపథ్యంలో 2026లో బులియన్ మార్కెట్లో అస్థిరంగానే ఉన్నాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఏప్రిల్ 19వ తేదీన ఆదివారం సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా అక్షయ తృతీయ వేడుకల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు స్వల్ప మార్పులకు లోనయ్యాయి. అక్షయ తృతీయ కారణంగా బంగారం షాపులు మహిళలతో కిటకిటలాడుతాయి. ఈ రోజు బంగారం కొనుగోలు చేస్తే మంచిదని నమ్ముతుంటారు. అందుకే ఎంతో కొంత బంగారం కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. ఇక మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పసిడికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. మరి ఆదివారం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది.



విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది.
ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,930 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,950 వద్ద కొనసాగుతోంది.
ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది.
చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,56,660 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,600 వద్ద ఉంది.
బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది.
ఇక వెండి ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్, చెన్నైలలో కిలో వెండి ధర రూ.2,80,000 వద్ద కొనసాగుతోంది. ఇతర నగరాల్లో రూ.2,75,000 వద్ద ట్రేడవుతోంది.

## స్కోడా కుషక్‌పై రూ.3 లక్షల రాయితీ

న్యూఢిల్లీ,
ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం స్కోడా..అక్షయ తృతీయ సందర్భంగా ప్రత్యేకంగా కుషక్ మాడల్‌పై రూ.3 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్టు ప్రకటించింది. 1.0 లీటర్ల టీఎస్‌ఐ ఇంజిన్‌తో తయారైన ఈ మాడల్‌ను ఎనిమిది గేర్లు, నూతన టెక్నాలజీతో తీర్చిదిద్దింది. కంపెనీ వద్ద అమ్ముడుపోని వాహనాలను క్లియర్ చేయడంలో భాగంగా ఈ కుషక్‌పై రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది.ఈ ఆఫర్ ప్రస్తుత నెల వరకు మాత్రమే వర్తించనున్నదని పేర్కొంది. ఈ డిస్కౌంట్ మొత్తంలో రూ.2 లక్షల వరకు నగదు రూపంలో లభించనుండగా, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ.50 వేలు, కార్పొరేట్ లేదా లాయల్టీ ప్రయోజనాల కింద రూ.50 వేల వరకు ఇస్తున్నది. ప్రస్తుతం కుషక్ మాడల్ రూ.10.61 లక్షలు మొదలుకొని రూ.18.43 లక్షల లోపు లభించనున్నది.





# స్పోర్ట్స్


## హమ్మయ్యా కేకేఆర్‌కి ఫస్ట్ విక్టరీ.. హై టెన్షన్‌గా సాగిన లో స్కోరింగ్ మ్యాచ్!

-ఆఖరి ఓవర్ వరకూ సాగిన మ్యాచ్
-మూడు బౌండరీలతో మ్యాచ్‌ని ముగించిన రింకూ
-ఈ సీజన్‌లో తొలి విజయాన్ని అందుకున్న కేకేఆర్

వరుసగా ఐదు మ్యాచ్‌లలో ఓడిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు మొత్తానికి ఫస్ట్ విక్టరీ దక్కింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లలో ఓడిపోగా, ఒక మ్యాచ్ మాత్రం వర్షం కారణంగా రద్దయింది. ఇప్పటి వరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలోనూ గెలుపే లేకుండా ఉన్న కేకేఆర్‌కు హోం గ్రౌండ్ ఈడెన్ గార్డెన్స్‌లో మొట్టమొదటి విజయం లభించడం విశేషం. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఏడో మ్యాచ్‌లో ఆఖరి వరకూ టెన్షన్ పెట్టి మొత్తానికి గెలిచేసింది.లో స్కోరింగ్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఫ్యాన్స్ మొత్తాన్ని హై టెన్షన్ పెట్టింది. ఓపెనర్లు ఇద్దరూ డకౌట్లు కావడం, మిడిలార్డర్ కుప్పకూలడంతో మళ్లీ మ్యాచ్ ఓడిపోతుందేమో అనిపించింది. కానీ రింకూ సింగ్ - అనుకుల్ రాయ్ కలిసి మ్యాచ్‌ని మలుపు తిప్పారు. దాంతో 19.4 ఓవర్లలో కేకేఆర్ విజయం సాధించింది. హాఫ్ సెంచరీతో రింకూ సింగ్ మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు.రాజస్థాన్ రాయల్స్ అందించిన 156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ టిమ్ సైఫర్ట్ తొలి బంతికే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మరో ఓపెనర్ అజింక్య రహానే రెండు బంతులు ఆడి సున్నా పరుగులకే అవుటయ్యాడు. దాంతో కేకేఆర్ కేవలం 5 పరుగులకే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ బౌలింగ్‌కి సహకరించడంతో కేకేఆర్ బౌలింగ్‌లో రాణించినా బ్యాటింగ్‌లో విఫలమైంది.వరుస వికెట్లు కోల్పోయినా కామెరూన్ గ్రీన్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 13 బంతుల్లోనే నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 27 పరుగులు చేసిన గ్రీన్ రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. షాట్ ఆడేందుకు ముందుకు రావడంతో లెగ్ సైడ్ వైడ్ బాల్‌ని అందుకుని కీపర్ ధృవ్ జురేల్ స్టంప్ అవుట్ చేశాడు. దాంతో కేకేఆర్ పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత అంగ్‌క్రిష్ రఘువంశీ 19 బంతుల్లో కేవలం పది పరుగులు మాత్రమే చేసి రవీంద్ర జడేజా బౌలింగ్‌లో ఎల్‌బీడబ్ల్యూ అవడంతో కేకేఆర్ 52 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది.రోవ్‌మన్ పావెల్ 20 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 23, రమణదీప్ సింగ్ 13 బంతుల్లో ఒక ఫోర్‌తో 10 పరుగులు చేసి అవుటయ్యారు. దాంతో 85 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలో రింకూ సింగ్ - అనుకుల్ రాయ్ కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ ఇద్దరూ కలిసి మరో వికెట్ పడకుండా 37 బంతుల్లో 76 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. రింకూ సింగ్ 34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 51 పరుగులు చేయగా, అనుకుల్ రాయ్ 16 బంతుల్లో 29 పరుగులు చేశాడు. దాంతో కేకేఆర్ 19.4 ఓవర్లలో విజయం సాధించింది.



## చెన్నైకి మళ్లీ కష్టాలు.. ఐపీఎల్‌కు దూరమైన చిన్నోడు..!




పంతొమ్మిదో సీజన్‌లో అంచనాలను ఏమాత్రం అందుకోలేక తీవ్రంగా నిరాశపరుస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ కు మరో బిగ్ షాక్. పవర్ ప్లేలో చెలరేగుతూ చెన్నైకి బ్యాటింగ్ అస్త్రంగా మారిన ఆయుశ్ మాత్రే గాయంతో టోర్నీకి దూరమయ్యేలా ఉన్నాడు. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో ఇబ్బంది పడిన మాత్రే.. 30 పరుగులకే ఔటయ్యాడు. తొడ కండరాల నొప్పితో నడవలేకపోయిన ఈ చిచ్చరపిడుగును సహాయక బృందం డగౌట్‌కు తీసుకెళ్లారు. మాత్రే ఆరోగ్యంపై స్పందించిన బ్యాటింగ్ కోచ్ ఆందోళన వ్యక్తం చేశాడు.ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ నిర్దేశించిన 195 పరుగుల ఛేదనలో క్రీజులోకి వస్తూనే బౌండరీలతో చెలరేగాడు. హైదరాబాద్ పేసర్ ప్రఫుల్ హింగే ఓవర్లో ఐదు ఫోర్లతో చెలరేగాడీ హిట్టర్. అయితే.. రెండో పరుగు తీసే క్రమంలో అనూహ్యంగా ఎడమ కాలి కండరాలు పట్టేయడంతో మాత్రే ఇబ్బంది పడ్డాడు. ఫిజియో వచ్చి పరీక్షించినా అతడికి ఉపశమనం లభించలేదు. నితీశ్ ఓవర్లో క్లాసెన్ డైవింగ్ క్యాచ్‌తో ఔటైన మాత్రే.. నడవడానికి కష్టపడడంతో సహాయక సిబ్బంది చేయందించారు.డగౌట్‌లో మాత్రేను పరీక్షించిన బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ గాయం తీవ్రతపై స్పందించాడు. ఐపీఎల్‌కు మాత్రే దూరమయ్యేలా ఉన్నాడని, కొత్త బ్యాటర్‌ను తీసుకుంటామని అతడు తెలిపాడు. 'కండరాల చీలిక వచ్చి ఉండవచ్చు.. ఆ గాయం తీవ్రత ఎంతలా ఉందనేది తెలియదు. ఒకట్రెండు రోజుల్లో మాత్రేకు స్కానింగ్ పరీక్ష చేయిస్తాం. ఒకవేళ గాయం తీవ్రత పెద్దదైతే అతడు టోర్నీకి దూరమవ్వడం ఖాయం.మాత్రే అందుబాటులో లేకపోవడం నిజంగా మాకు చెడు వార్త. అతడు చాలా మంచిగా ఆడుతున్నాడు. ఇప్పుడు అతడు గాయపడినందున మరొకరికి అవకాశం ఇవ్వక తప్పదు. మూడో స్థానంలో ఆడేందుకు కొందరు ఆటగాళ్లు ఉన్నారు. అయితే.. ఎవరికి చోటు దక్కుతుంది అనేది ఆసక్తిగా ఉంది' అని హస్సే వెల్లడించాడు. మాత్రే గాయపడడంతో అతడి స్థానంలో ఉర్విల్ పటేల్ మూడో స్థానంలో ఆడే అవకాశముంది. పంతొమ్మిదో సీజన్‌లో రెండే విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన చెన్నై ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌ను ఢీ కొట్టనుంది.

## టీ20ల్లో సంచలనం..

**వైభవ్ వికెట్‌తో చరిత్ర సృష్టించిన మిస్టరీ స్పిన్నర్..!**

పొట్టి క్రికెట్‌లో భారత ఆటగాడు వరుణ్ చక్రవర్తి సంచలనం సృష్టించాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన వరుణ్ రెండొందల వికెట్ల క్లబ్‌లో చేరాడు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ని ఔట్ చేయడం ద్వారా వరుణ్ ఈ ఫీట్ సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 200ల వికెట్లు తీసిన భారత స్పిన్నర్‌గా అవతరించాడు. మొత్తంగా.. ఐదో బౌలర్‌గా ఘనత సొంతం చేసుకున్నాడీ లెగ్ స్పిన్నర్ ఐపీఎల్ సంచలనంగా భారత జట్టులోకి వచ్చిన వరుణ్ చక్రవర్తి టీ20ల్లో రెండొందల వికెట్లు తీశాడు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌తో మళ్లీ ఫామ్ అందుకున్న ఈ లెగ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ రికార్డును బ్రేక్ చేశాడు. చైనామన్ బౌలర్ కుల్దీప్ 160 ఇన్నింగ్స్‌ల్లో 200 వికెట్లు తీయగా వరుణ్ కేవలం 155 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ క్లబ్‌లో చేరాడు.



**అగ్రస్థానంలో అర్ష్‌దీప్**
భారత బౌలర్లలో అందరికంటే తక్కువగా151 ఇన్నింగ్స్‌ల్లో రెండొందల వికెట్లతో అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జయదేవ్ ఉనాద్కాట్(162 ఇన్నింగ్స్‌లు), షమీ(165 ఇన్నింగ్స్‌లు)లు నాలుగు, ఐదు స్థానాలు దక్కించుకున్నారు. అంతర్జాతీయంగా చూస్తే.. డ్వేన్ బ్రావో(వెస్టిండీస్), సునీల్ నరైన్(వెస్టిండీస్).. భారత బౌలర్లు భువనేశ్వర్ కుమార్, అమిత్ మిశ్రా, అశ్విన్, హార్దిక్ పాండ్యాలు సైతం రెండొందల వికెట్ల వీరుల జాబితాలో ఉన్నారు.



అందాలు చూపిస్తు సెగలు రాజేస్తున్న నటి ప్రగ్యా జైస్వాల్..




# ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం..

## మహావతార్ పరశురామ్' మోషన్ పోస్టర్ రిలీజ్

భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశురామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది.కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం. సామ్ సి.ఎస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం అత్యాధునిక 3డి యానిమేషన్ సాంకేతికతతో సిద్ధమవుతోంది. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రం తెలుగు, కన్నడ, హిందీ, తమిళం మరియు మలయాళ భాషల్లో 2027 డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# నాని 'జెర్సీ' మ్యాజిక్‌కు ఏడేళ్లు.. సోషల్ మీడియాలో ట్రెండింగ్!




న్యాచురల్ స్టార్ నాని నటించిన క్లాసిక్ చిత్రం 'జెర్సీ' విడుదలై నేటికి సరిగ్గా ఏడేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పోస్టలను షేర్ చేస్తూ అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటుంది. యువ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, ఒక విఫలమైన క్రికెటర్ తన కొడుకు కోసం తిరిగి బ్యాట్ పట్టి ఎలా విజేతగా నిలిచాడనే భావోద్వేగభరితమైన కథతో వచ్చి ప్రేక్షకులను కన్నీరు పెట్టించింది. అర్జున్ పాత్రలో నాని నటన కెరీర్ బెస్ట్ అనిపించగా, అనిరుధ్ అందించిన సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఏడేళ్లు గడిచినా 'అర్జున్' పాత్ర ఇప్పటికీ లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం జాతీయ అవార్డులను కూడా గెలుచుకోవడం విశేషం.

# అనన్య కూడా మొదలెట్టిందిగా..! ఎక్స్‌క్లూజివ్ కంటెంట్..

## ఎంతమంది సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నారంటే



ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్.. ఇప్పుడు ఎక్కడ చూసిన ఇదే గోల. సోషల్ మీడియా మొత్తం ఇదే రచ్చ జరుగుతుంది. అయితే సోషల్ మీడియా ద్వారా సెలబ్రిటీలు అభిమానులకు మరింత దగ్గరవుతున్నారు. చాల మంది ముద్దుగుమ్మలు సినిమాలతో కంటే సోషల్ మీడియాలోనే చాలా యాక్టివ్ గా ఉంటారు. సినిమా అప్డేట్స్ తో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటుంటారు. చాలా మంది అందాల తారలు తమ గ్లామర్ తో నెట్టింట తెగ సందడి చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్ గోల ఎక్కువైంది. సబ్‌స్క్రిప్షన్ తీసుకుంటే ఎక్స్ క్లూజివ్ కంటెంట్ ఉంటుంది అంటూ కొంతమంది ముద్దుగుమ్మలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నారు. హాట్ బ్యూటీ విష్ణు ప్రియా ఇప్పటికే ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టింది.సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫొటోలతో వీడియోలతో రచ్చ చేసే విష్ణు ప్రియా ఇప్పుడు ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్ మొదలు పెట్టి ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ అందిస్తున్నారు. రూ. 390 కడితే ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ అందిస్తాం అంటూ నెటిజన్స్ ను ఆకట్టుకుంటున్నారు. ఇక ఇప్పుడు విష్ణు ప్రియా బాటలోనే నటి అనన్య నాగళ్ల కూడా మొదలు పెట్టింది. ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ కోసం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలంటూ ఆఫర్ ఇచ్చింది.ఇన్ స్టా సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టింది అనన్య నాగళ్ల.. తన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ కోసం నెలకు రూ.390 సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సాధారణ ఫాలోవర్లకు కనిపించని గ్లామరస్ ఫొటో షూట్స్ ను సబ్‌స్క్రిప్షన్ అందిస్తుంటారు కొందరు. ఇక ఇప్పుడు అనన్య కూడా ఇలా సబ్‌స్క్రిప్షన్ పెట్టడంతో ఆమె అభిమానులు షాక్ అవుతున్నారు. ఆమె సబ్‌స్క్రిప్షన్ లో ఏం కంటెంట్ ఇస్తుందా అని అందరూ మాట్లాడుకుంటున్నారు. ఇక ఇప్పటికే 700 మంది సబ్‌స్క్రైబ్ చేసుకోవడం గమనార్హం.

# జైలర్-2' ఓటీటీ డీల్ 160కోట్లు?



సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జూన్‌లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'జైలర్' బాక్సాఫీస్ బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో ఈ సీక్వెల్‌పై మరింతగా అంచనాలు ఏర్పడ్డాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సంస్థ 160కోట్లకు కొనుగోలు చేసిందని తెలిసింది. ఇది ఇప్పటివరకు తమిళ సినిమా ఓటీటీ హక్కుల విషయంలో రికార్డని, రజనీకాంత్ సినిమాల్లో కూడా అత్యధికమని చెన్నై సినీ వర్గాలంటున్నాయి.చిత్ర నిర్మాణ సంస్థ సన్‌పిక్చర్స్‌తో ఇటీవలే అమెజాన్ ప్రైమ్ ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుందని సమాచారం. 'జైలర్' తొలిభాగం దాదాపు 600కోట్లు వసూలు చేసింది. ఈ నేపథ్యంలో సీక్వెల్ బాక్సాఫీస్ పర్ఫార్మెన్స్‌పై ట్రేడ్ వర్గాలు నమ్మకంగా ఉన్నాయి. ఈ క్రేజ్ కారణంగానే అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి డిజిటల్ హక్కుల్ని కొనుగోలు చేసిందని అంటున్నారు. ఎస్‌జే సూర్య, రమ్యకృష్ణ, యోగిబాబు తదితరులు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, విజయ్ సేతుపతి అతిథి పాత్రల్లో కనిపించనున్నారు.

# 'మైసా' కోసం కసరత్తులు



పుష్ప' ఫ్రాంఛైజీ, 'యానిమల్' 'ఛావా' చిత్రాలతో జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతుల్ని సంపాదించుకుంది అగ్ర నాయిక రష్మిక మందన్న. తాజాగా ఆమె 'మైసా' చిత్రంతో కెరీర్‌లోనే ఓ ఛాలెంజింగ్ రోల్‌ని పోషిస్తున్నది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో గిరిజన తెగకు చెందిన గోండ్ మహిళగా కనిపించనుంది రష్మిక మందన్న. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. ఈ సినిమాలోని యాక్షన్ ఘట్టాల కోసం రష్మిక మందన్న ప్రతిరోజూ 8 గంటల కఠోర శిక్షణ తీసుకుంటున్నది. అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండిలాంగ్ పర్యవేక్షణలో బ్యాంకాక్‌లో ఈ ట్రెయినింగ్ జరుగుతున్నది.మైసా' కథ విన్న తర్వాత పాత్ర కోసం తాను శారీరకంగా, మానసికంగా మరింత దృఢంగా కనిపించాలని రష్మిక నిర్ణయించుకుందని, యాక్షన్ ఘట్టాలన్నీ సహజంగా కనిపించాలనే లక్ష్యంతో బ్యాంకాక్‌లో స్టంట్స్, కంబాట్ ట్రెయినింగ్ తీసుకుంటున్నదని మేకర్స్ తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన పోస్టర్స్‌ను విడుదల చేశారు. త్వరలో కేరళలో 16రోజుల పాటు జరిగే కీలక యాక్షన్ షెడ్యూల్ కోసం రష్మిక మందన్న ఈ శిక్షణ తీసుకుంటున్నది. ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, నిర్మాతలు: అన్‌ఫార్ములా ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: రవీంద్ర పుల్లె.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com